Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 185 విశాఖపట్నం, 04 మే 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ స్థానం పరిధిలో వినియోగించనున్న ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. ఇదివరకే ర్యాండమైజేషన్ పూర్తయినప్పటికీ పార్లమెంటు బరిలో 33 మంది అభ్యర్థులు పోటీ పడుతున్న నేపథ్యంలో అదనంగా బ్యాలెట్ యూనిట్ వినియోగిస్తున్న క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, రాజకీయ పార్టీల అభ్యర్థుల సమక్షంలో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పార్లమెంటు నియోజకర్గ పరిధిలో ఉన్న 1,800 పైచిలుకు పోలింగ్ కేంద్రాల్లో వినియోగించేందుకు అనువుగా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈవీఎంలను కేటాయించారు.

ఈవీఎంల నోడల్ అధికారి టి. ప్రవీణ, ఎన్నికల సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేం వస్తూనే రూ.4 వేలు పెన్షన్ ఇస్తాం... జగన్ 2028 నాటికి రూ.250 పెంచుతాడంట !



టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రజాగళం సభలో మేనిఫెస్టో హామీలను ప్రస్తావించారు. తాము అధికారంలోకి వస్తూనే ఏప్రిల్ నెల నుంచి వర్తించేలా రూ.4 వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించారు. కానీ జగన్ 2028 నాటికి రూ.250 పెంచుతాడంట అని వెల్లడించారు. ఇప్పుడు చెప్పండి... పేదల పెన్నిధి ఎవరు? అని చంద్రబాబు ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పేదల పక్షమేనని అన్నారు.

ఏపీలో సచివాలయాలు, పంచాయతీల్లో 1.50 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని, వారు ఒక్కొక్కరు 40 మందికి ఇంటి వద్దనే పెన్షన్లు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఈ ముఖ్యమంత్రి వృద్ధులను చంపేసే పరిస్థితికి వచ్చాడని చంద్రబాబు మండిపడ్డారు. ఇంటి దగ్గర ఇవ్వకుండా, వృద్ధులను సచివాలయాలకు తిప్పి, అక్కడా ఇవ్వకుండా పండుటాకుల వంటి ముసలి వాళ్లను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత దుర్మార్గం ఇది, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని చంద్రబాబు ధ్వజమెత్తారు.

ఈ నెల పెన్షన్లపైనా తాము పోరాడామని, సిబ్బంది ద్వారా ఇప్పించాలని చెప్పామని, కానీ ఈ దుర్మార్గుడు ఇంటివద్దనే ఇవ్వకుండా బ్యాంకు ఖాతాల్లో వేశాడు... బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు విత్ డ్రా చేయడం ముసలివాళ్లకు తెలుసా? అని ఆగ్రహం వెలిబుచ్చారు.

"ఐఏఎస్ చదువుకున్న రాష్ట్ర

(మిగతా 2లో)

## సునీత, వైఎస్ షర్మిల పిటిషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు




అమరావతి: వివేకా హత్య కేసులో వైకాపా అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి మాట్లాడొద్దంటూ కడప జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 16న జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, పులివెందుల తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి హైకోర్టులో వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు.

పిటిషనర్ల తరఫున మురళీధర్‌రావు, గూడపాటి వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు.

(మిగతా 2లో)

## ఏయూ ఐటిబిఐని సందర్శించిన డిఎస్‌టి బృందం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టెక్నాలజీ బిజినెస్ ఇక్యుబేషన్ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంక్లూజివ్ (ఐటిబిఐ) కేంద్రాన్ని డిఎస్‌టి నిపుణుల బృందం డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ సి.ఎస్ యాదవ్‌లు సందర్శించారు. ఇన్నోవేషన్ ఎంటర్‌ప్యూనర్‌షిప్ రంగాలో పనిచేస్తున్న విధానాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. ఐటిబిఐ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య హెచ్.పురుషోత్తం అతిధులకు స్వాగతం పలికారు. ఐటిబిఐ-సిఈఓ రవి ఈశ్వరపు గత ఏడాది కాలంలో చేసిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి

(మిగతా 2లో)

## చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖిని తలుపు తట్టి లేపటమే.. వైఎస్ జగన్



మరో 10 రోజులలో ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం జరగనుందని ఈ యుద్ధంలో వైసీపీని గెలిపించాలన్నారు. ఈ ఎన్నికలలో చంద్రబాబుకు ఓటు వేస్తే కొండ చిలువ నోట్లో తల పెట్టినట్టే అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు పలికినట్టే అన్నారు సీఎం జగన్, నేడు నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగన్ చంద్రబాబు కూటమిని ఓడించాలన్నారు.

**రాబోయే ఐదేళ్ళలో పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు**

ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ళలో పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలన్నారు. జగన్ కు ఓటు వేస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబుకు ఓటేస్తే మాత్రం పథకాలు రద్దు అవుతాయని అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే చంద్రముఖిని తలుపు తట్టి లేపటమే అని అన్నారు. ఇప్పటివరకు చంద్రబాబు ప్రజల కోసం చేసిన ఒక్క మంచి పని చెప్పమన్నారు.

**ఇంటింటికీ కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తారంట.. నమ్ముతారా?**

14ఏళ్ళు సీఎంగా పని చేసిన చంద్రబాబు హిస్టరీలో ఒక మంచి పని చేశారా? చెప్పాలన్నారు. చంద్రబాబు పేరుచెప్తే పేదలకు ఆయన అందించిన ఒక్క స్కీం అయినా గుర్తొస్తుందా అన్నారు. రాష్ట్రంలో జరుగుతుంది కులాల మధ్య యుద్ధం కాదన్న జగన్ రాష్ట్రంలో క్లాస్ వార్ జరుగుతుందన్నారు. కొత్త కొత్త మోసాలతో కూటమి ఎన్నికల్లో వస్తుందని ఇంటింటికీ కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తారంట .. మీరు నమ్ముతారా అని జగన్ ప్రశ్నించారు.

**నిరుపేదలకు, పేద కుటుంబాల విద్యార్థులకు మీ జగన్ చేసిందిదే**

తన పాలనలో నిరుపేదలకు, పేద కుటుంబాల విద్యార్థులకు ఎంతో చేశానని అన్నారు. అవ్వా తాతలకు ఇంటికే మూడు వేల రూపాయల పెన్షన్, రాష్ట్రంలో 93 శాతం పిల్లలకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్, ప్రభుత్వ స్కూళ్ళలో ఆరవ తరగతి నుంచి డిజిటల్ క్లాస్ రూములు,

(మిగతా 2లో)

## ఏంటీ దారుణం.. మన ఆస్తి మనదని రుజువు చేసుకోవాలా?: పవన్



కైకలూరు: వైకాపా ప్రభుత్వం యువతను గంజాయి మత్తుకు బానిస చేసిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఎంతో కీలకమని, ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్ ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల కోసం గళమెత్తిన పార్టీ జనసేన అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భయపడకుండా బతకాలన్నదే తన కోరికన్న పవన్.. సమస్యల పరిష్కార బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

"వైకాపా పాలనలో 112 మంది జర్నలిస్టులపై దాడులు జరిగాయి. 430 కేసులు నమోదు చేశారు. మీడియాను కట్టడి చేసేందుకు జీవో నెంబర్ 1 తీసుకొచ్చారు. అసెంబ్లీలో చర్చ జరగకుండానే, భూములు దోచేసే చట్టం తీసుకొచ్చారు. మన ఆస్తి.. మనదని రుజువు చేసుకోవాలా? 90 రోజుల్లో రుజువు చేసుకోకపోతే దోచుకుంటారా? వంద గజాల భూమి ఉన్న వ్యక్తి కూడా న్యాయం కోసం హైకోర్టు తలుపు తట్టాలా?" అని పవన్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే కైకలూరు నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

## పింఛన్ల పంపిణీ.. ప్రతి నెలా ఇంత మందిని చంపాలని టార్గెట్ పెట్టుకున్నారా?: వైఎస్ షర్మిల



కడప: వృద్ధులకు పింఛన్ల పంపిణీలో వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రతి నెలా ఇంత మందిని చంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారా? అని నిలదీశారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వానికి బానిసలు కావాల్సిన అవసరం ఐఏఎస్ అధికారులకు ఏముందని ప్రశ్నించారు. వైకాపాకు మేలు చేయాలని నెలనెలా ఇంత మందిని పొట్టన పెట్టుకుంటారా? అని షర్మిల మండిపడ్డారు.

మరోవైపు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.22 వేల కోట్లు బకాయి పడిందని షర్మిల విమర్శించారు. చివరికి మెడికల్ బిల్లులనూ పెండింగ్‌లో పెట్టారని ఆరోపించారు. వారి మొర ఆలకించే పరిస్థితే లేకుండా పోయిందన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. 11వ పీఆర్సీ ప్రకారం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐఆర్‌లో కూడా కోతపెట్టారన్నారు. 12వ పీఆర్సీ అమలు చేయాల్సిన ప్రభుత్వం.. 11వ పీఆర్సీలోనే కోతలు పెట్టిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఉద్యోగులను జగన్ ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు.

విశాఖ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం
బ్రాహ్మణ బంధువులు అందరికి ఇదే మా ఆహ్వానం
విశాఖపట్నం లోక్ సభ పరిధి లోని బ్రాహ్మణ సంఘాలు, ప్రతినిధుల ఆశీర్వాదంతో బ్రాహ్మణ ఐక్య వేదిక నిర్వహణలో బ్రాహ్మణ ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నాము.
తేది: 04 మే, 2024 శనివారం
సమయం: 4:30 సాయంత్రం నుంచి
వేదిక: ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్,
సింహాచలం పాత గోశాల జంక్షన్, విశాఖపట్నం.
గమనిక: సమావేశం అనంతరం ఫలహారం ఏర్పాట్లు చేయడం జరిగింది.
విన్నపం: ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సంఘాల ప్రముఖులు, నాయకులు, అన్ని శాఖల బ్రాహ్మణ సోదరి సోదరీమణులు పెద్ద సంఖ్యలో విచ్చేసి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించవలసిందిగా కోరుతున్నాం.
విశాఖ పరిధిలోని ప్రతి బ్రాహ్మణ కుటుంబానికీ ఇదే మా సాదర పూర్వక ఆత్మీయ ఆహ్వానం.
సదస్సులో పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులు పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.
ఇట్లు
బ్రాహ్మణ ఐక్య వేదిక, విశాఖ
కన్వీనర్, వంగూరి గణేష్
సెల్: 9849276884


## ఏపీలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం..!



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని రెండు రోజుల పాటు రాష్ట్రంలో ప్రచారం చేయనున్నారు. ఈనెల 6, 8 తేదీలలో ప్రధాని మోదీ, టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఉమ్మడి ప్రచార సభలు నిర్వహించనున్నారు. ఈనెల 6వ తేదీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వేమగిరి చేరుకుని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఎన్నికల సభలో పాల్గొంటారు. 6వ తేదీ సాయంత్రం 5 గంటల 45 నిమిషాలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు ప్రధాని వెళ్లనున్నారు. సాయంత్రం 5 :55 గంటలకు అనకాపల్లి చేరుకొని బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌కు మద్దతుగా మోదీ ప్రచారం చేస్తారు. ఈ సభలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రసంగించనున్నారు.

అలాగే ఈనెల 8వ తేదీన బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతికి మోదీ చేరుకుంటారు. పీలేరు అసెంబ్లీ పరిధిలో కలికిరి సభ ప్రాంగణం వద్దకు మధ్యాహ్నం 3 గంటలకు రానున్న ప్రధాని.. రాజంపేట బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి, ఇతర అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. మోదీ సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సభలో పాల్గొననున్నారు.

(మిగతా 2లో)



## (మొదటి పేజీ తరువాయిలు)

### మేం వస్తూనే రూ.4 వేలు పెన్షన్ ఇస్తాం... జగన్ 2028 నాటికి రూ.250 పెంచుతాడంట !

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అడుగుతున్నా... ముసలివాళ్లు ఐదు కిలోమీటర్ల దూరంలోని బ్యాంకుకు వెళ్లగలరా? బ్యాంకుకు వెళితే ఆధార్ కార్డు కావాలి, పాన్ నెంబరు కావాలి... పాపం ఆ ముసలివాళ్లు ఎక్కడికి వెళ్లాలో దిక్కుతెలియకుండా అవస్థ పడుతున్నారు. ఇప్పుడు చెబుతున్నా... మీ కుటుంబానికి పెద్ద కొడుకుగా నేనుంటా. రూ.4 వేల పెన్షన్ ఇస్తా... 1వ తేదీనే మీ ఇంటి వద్దనే పెన్షన్ ఇచ్చే బాధ్యత నాది. ప్రభుత్వాన్ని, సీఎస్ ను హెచ్చరిస్తున్నా... ప్రజలను ఇబ్బంది పెట్టడం భావ్యం కాదు. వృద్ధులు పడే క్షోభ నేను చూశాను... వారి ఉసురు మీకు తగులుతుంది'' అంటూ చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### సునీత, వైఎస్ షర్మిల పిటిషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు

కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలపై జిల్లా కోర్టులో కూడా సునీత తదితరులు అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశారు. సాధ్యమైనంత త్వరగా ఆ వ్యాజ్యాలపై విచారణ జరిపి, ఈనెల 8వ తేదీలోపు తగు నిర్ణయం తీసుకోవాలని జిల్లా కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టులో వేసిన వ్యాజ్యాలపై విచారణను ముగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

### ఏయూ ఐటిబిఐని సందర్శించిన డిఎస్‌టి బృందం

తదితర అంశాలను వివరించారు. నిర్ధేశిత లక్ష్యాలను చేరుకుని లాభదాయకంగా పయనిస్తున్న విధానాన్ని తెలియజేశారు.స్టార్టప్ సంస్థల స్థాపనకు భవనాల అవసరం ఉందని, దీనికి అవసరమైన నిధులను డిఎస్‌టి నుంచి అందించాలని కోరారు.

డిఎస్‌టి ప్రతినిధులు ఏయూ ఐటిబిఐ పనితీరును నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, రీసెర్చ్-డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఏ.కె.ఎం పవార్ తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖిని తలుపు తట్టి లేపటమే.. వైఎస్ జగన్

ఇంగ్లిష్ మీడియం బైజూస్ కంటెంట్, ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు బైలింగువల్ టెక్స్ బుక్స్ ఇస్తున్నామన్నారు.

**రెండు బటన్లు ఆలోచించి నొక్కాలన్న జగన్**

గ్రామ సచివాలయాలు ద్వారా గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చామని, నేరుగా పేదల ఖాతాలోనే 2 లక్షల 70వేల కోట్ల రూపాయలు డీబిటి ద్వారా ఇచ్చామని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 2లక్షల 31వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. వాలంటీర్ల సేవలు కొనసాగాలంటే రెండు బటన్లు ఫ్యాన్ పై నొక్కాలని, పేదవాడి భవిష్యత్ కోసం లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రెండు బటన్లు ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

### ఏపీలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం..!

8న సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్దకు మోదీ రానున్నారు. ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఎన్డీఏ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రోడ్ షోలో పాల్గొననున్నారు.

## గంటా సమక్షం లో వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం కు చెందిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు గంటా శ్రీనివాసరావు సమక్షం లో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. స్థానికం గా గల గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం లో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమం లో మండలం లో మూలకుద్దు గ్రామం ఎస్ సి కోలనీ కి చెందిన ఎర్రంశెట్టి శ్రీధర్, బవిరిశెట్టి శ్రీనుబి అప్పారావు, వై పృథ్వి, బి చిట్టిబాబు, వై శివ, వై వెంకట లక్ష్మీ, డి పైడిరాజు, అలాగే వైసీపీ కి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు సుమారు 150 కుటుంబాలకు చెందిన వారు అలాగే, భీమిలి జోన్2 వ డివిజన్ వలందపేటకు చెందిన బవిరిశెట్టి రాంబాబు, బి వాసు, బి పూర్ణ అచ్చిబాబు, బి బుజ్జి మరియు వైసీపీ కి చెందిన 100 మందినాయకులు, కార్యకర్త లు తెలుగుదేశం పార్టీ తీర్థం బుచ్చుకొన్నారు.వారికి భీమిలి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భం గా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రం కూటమి ప్రభుత్వం రావడం ఖాయం అని భీమిలి లో తన గెలుపు తథ్యం అని అయితే తనకు భారీ మెజార్టీ వచ్చేలా అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు,2 వ డివిజన్ కార్పోరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ, గాడు అప్పలనాయుడు,పార్టీ మండల శాఖ అధ్యక్షులు డిఎఎన్.రాజు, మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి, యరబాల అనిల్ ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయం





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపు ఖాయం అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక అన్నారు,శుక్రవారం ఆయన జీ కే వీధి మండలం పెడవలస వారపు సంతలో బీజేపీ జనసేన టీడీపి కూటమి అభ్యర్థులు కు మద్దతు గా సంతలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి ,లకే స్వాతి తో కలసి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, విద్యుత్ చార్జీల పెంపు,చెత్త పన్ను బస్ చార్జీలు పెంపు వంటివి రాష్ట్రంలో ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు వైసీపీ ప్రభుత్వం పై అని ఎన్డీయే కూటమి తప్పక విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని కూటమి ప్రభుత్వం వస్తే ఎన్డీఏ మేనిఫెస్టో లో స్పెషల్ డిఎస్సీ మొదటి సంతకం చేస్తారని,నిరుద్యోగులకు 3000 వేల రూపాయల నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం, దివ్యాంగులకు 6000 పింఛన్, వృద్ధులకి 4000 రూ పింఛన్, ప్రతీ గృహిణి కి నెలకు 1500 రూ ,అదేవిధంగా ప్రతీ చదువుకునే విద్యార్థులు కు ఏడాదికి15000 వేల రూపాయలు, ఎంతమంది ఉన్నా ఇస్తారని రైతులకు 20,000 రూపాయల ఇవ్వనుందని 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నారు అని ప్రతీ గ్రామ వాలింటర్ కు 10,000 రూ ఇస్తారని ,మహిళలు కు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తామని తెలిపారు ఇది ఉమ్మడి మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను అమలు చేస్తారని తెలిపారు ,అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి చెయ్యాలి అనుకుంటే ఎన్డీయే కూటమి అభ్యర్థులు ను కమలం గుర్తుకు ,సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలు ను అభ్యర్దించారు ,ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దుక్కిరి ప్రభాకర్, జిల్లా బీజేపీ గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జి లకే భాస్కర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్ల చిరంజీవి దులపల్లి సుజీవ్ కుమార్ ,బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రమణ తదితరులు వారపు సంత లో ప్రచారం నిర్వహించారు.

శనివారం 04-05-2024

పంచాంగం

క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

| | |
|---|---|
| తిథి | : బ. ఏకాదశి సా. 06.03 |
| నక్షత్రం | : పూర్వాభాద్ర రా. 08.03 |
| వర్జ్యం | : తె. 03.58 ల 05.38 |

### రాష్ట్ర తూర్పుకాపు పొలిటికల్ యాక్షన్ కమిటీ తుది జాబితా సిద్ధం చేసిన యువనేత మోహన్ కుమార్ గంటెడా

దాదాపు 5000 మందితో నూతన కార్యాచరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్రలో దిగ్విజయంగా తూర్పుకాపు వ్యాపార సమాఖ్య సమావేశాలు మరియు రైతు సదస్సులు, యువశక్తి సదస్సులు నిర్వహించిన రాష్ట్ర తూర్పుకాపు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువనేత గంటెడా మోహన్ కుమార్ తూర్పుకాపు జాతి ఆత్మ గౌరవం నిలబెట్టడానికి దాదాపు 5000 మంది కొత్త సభ్యులతో సోషల్ మీడియా వేదికగ బలమైన రాష్ట్ర తూర్పుకాపు పొలిటికల్ యాక్షన్ కమిటీ TKPAC జాబితా సిద్ధం చేసారు, ఈ పొలిటికల్ యాక్షన్ కమిటీ తూర్పుకాపు అభ్యర్థులు నిల్చున్నచోట వారి గెలుపునకు బీసీ సంఘాలతో కలిసి ఐక్యతతో అభ్యర్థులను గెలుపుకి బలంగా కృషి చేస్తుందని యువనేత గంటెడా మోహన్ కుమార్ తెలిపారు. ఈ తూర్పుకాపు పొలిటికల్ యాక్షన్ కమిటీ లో ముక్యంగా తూర్పుకాపు యూత్, వ్యాపారస్తులు, ప్రైవేట్ ఎంప్లాయిస్, ఎన్ ఆర్ ఐస్ , క్రియశిలక రాజకీయ నేతలు ఉంటారని తెలియచేసారు.

### కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : టీడీపీ నాయకులు గంటా రవితేజ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** టీడీపీ, జనసేన, బీజేపీ కలయిక గల కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నియోజకవర్గ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ అన్నారు. ఎన్నికల ప్రచారం %శ్రీశీ% భాగం గా ఆయన శుక్రవారం ఆనందపురం మండలం పెద్దిపాలెం, గండిగుండం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భం గా కూలీలు, ప్రజల బాధలు, కష్టాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయిలు వేయడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. రాష్ట్రం లో అస్తవ్యస్త పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రజలు బాధలు పోవాలంటే మరలా ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు రావలసిన అవసరం ఉందన్నారు సైకిల్ గుర్తు పై ఓటు వేసి . భీమిలిలో గంటా శ్రీనివాసరావు ను విశాఖ ఎంపి గా భరత్ ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమం లో టీడీపీ, జనసేన, బీజేపీ లకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది

### జెవి రత్నం వ్యవస్థాపక కార్యదర్శి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం అన్నారు. ఈమేరకు శుక్రవారం ఉదయం రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ స్వీప్ కార్యక్రమకార్యక్రమాన్ని నగరంలో ఫిషింగ్ హార్బర్, ఎంవిపి కాలనీ లో చేపలు మార్కెట్, ఎంవిపి కాలనీ, లాసన్స్ బే కాలనీ ల్లో పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ మేధావులు విద్యార్థులు, కార్మికులు ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవాలి అని కోరారు. తమకు ఇష్టమైన నాయకులు పోటీలో లేకుంటే "నోటా" బటన్ నొక్కి పైన ఉన్న వారెవరూ కాదు అని తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. శత శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునెలా అవగాహన కల్పించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే ప్రజల పక్షాన ఉన్న నాయకులను గెలిపించుకోగలం అన్నారు. ఎవ్వరికీ ఓటు వేయకూడదనుకునే వారు నోటా కు ఓటు వేసే అవకాశం ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి, గ్రీన్ క్లైమేట్ టీం వాలంటీర్లు రవితేజ, రాజేశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు.

### 20 వవార్డులో గడప గడప కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం పెదవాల్టేరు 20వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ లీడర్ ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం లాసన్స్ బె కాలనీలో ఘనంగా జరిగింది రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది ఈ ప్రచారంలో పాల్గొన్న. 20వ వార్డు ప్రెసిడెంట్ మద్ది పోలిరెడ్డి. బి రమాదేవి. వెంకటేశ్వర స్వామి దేవస్థానం. చైర్ పర్సన్ పండరీబాయి గారు. బుజ్జి. శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాహుల్‌జీ మీరు దేశానికి ఏం చేసారు?

బెంగళూరుకు చెందిన ఒక అమ్మాయి ఇంగ్లీషులో ఓపెన్ లెటర్ (రాహుల్ గాంధీని ప్రశ్నిస్తూ) మీడియాలో వైరల్‌గా మారింది. రాహుల్ గాంధీని పిఎం నరేంద్ర మోడీతో పోల్చవచ్చా అని తనను తాను నిర్ణయించుకోవాలని ఆమె కోరింది లేఖ ఈ క్రింది విధంగా ఉంది

"ప్రియమైన మిస్టర్ రాహుల్ గాంధీ"

లక్షలాది మంది ప్రజలు తమ నాయకుడిగా నరేంద్ర మోడీని అనుసరిస్తారు, వారు అతనిని తమ ఆదర్శంగా భావిస్తారు. మన దేశంలో ఎంత మంది మిమ్మల్ని (రాహుల్ గాంధీ) తమ ఆదర్శంగా భావిస్తారు?

రాజవంశ అనుచరులకు అధికారాన్ని అప్పగించడానికి ఇష్టపడని దేశంలోని వ్యక్తి, నరేంద్ర మోడీని ఎన్నుకున్నారు మరియు ప్రజలు తిరస్కరించిన అదే రాజవంశానికి మీరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గాంధీ ట్యాగ్ కాకుండా, జీవితంలో ఏ రంగంలోనైనా మీరు సాధించిన విజయం ఏమిటి? వాస్తవానికి, చాలా కాలం నుండి ప్రజలను మోసం చేశారు, దయచేసి మాకు చెప్పండి మీరు నిజంగా ఏమి సాధించారు?

ప్రతి సంవత్సరం, నరేంద్ర మోడీ, తన పుట్టిన రోజున, తన తల్లిని కలుస్తాడు మరియు తల్లి సరైన మార్గంలో నడవడానికి సంకేతంగా భగవద్గీత కాపీని అందజేస్తాడు. మీ అమ్మగారు ఏం చేస్తుంటారు.

నరేంద్ర మోడీ మొదటిసారి పార్లమెంటులోకి ప్రవేశించినప్పుడు, ఆయన సభకు నమస్కరించారు మరియు దానిని ప్రజాస్వామ్య దేవాలయం అని పిలిచారు. మీరు అదే నమ్ముతారా? మీరు ఎప్పుడైనా పార్లమెంటును గౌరవించారా?

ప్రధాని అయిన తరువాత, గుజరాత్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు తన జీతం రూ. 21,00,000 ను పిల్లల విద్యా నిధికి విరాళంగా ఇచ్చారు. రాహుల్ మీరు ఎప్పుడైనా దేశం కోసం ఏదైనా సహకరించారా?

ప్రధాని మోడీ నాయకత్వంలో కేవలం 4 సంవత్సరాలలో 600 మంది ఉగ్రవాదులు నిర్మూలించబడ్డారు. మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది ఉగ్రవాదులు చంపబడ్డారు?

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, పేదలకు వంట గ్యాస్ కనెక్షన్లు లభించలేదు, కానీ 4 సంవత్సరాల కాలంలో, 50 మిలియన్లకు పైగా పేద ప్రజలకు మోడీ వంట గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు.

అదే విధంగా, గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిర్ధారించబడింది, మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేకపోయింది?

మోడీ ఏ కుటుంబానికి అనుకూలంగా లేదా స్వపక్షపాతాన్ని ప్రోత్సహించరు, కానీ మీ కుటుంబం మొత్తం పార్టీపై ఆధిపత్యం చెలాయించింది మరియు పార్టీని వారి వ్యక్తిగత ఆస్తిగా భావిస్తుంది. ఎందుకు? మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, రాబర్ట్ వాద్రాకు ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం ఎలా వచ్చింది?

ప్రధాని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డోక్లాం సమస్య ప్రారంభం కాలేదు. ఇది చాలా సంవత్సరాల క్రితం ప్రారంభమైంది, మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు. తమ సైనికులను తిరిగి పిలవాలని చైనీయులను బలవంతం చేసినది ప్రధాని మోడీ. మీ ప్రభుత్వం మరియు మీరు దీన్ని చేయగలిగారు?

6 సంవత్సరాల కాలంలో ప్రధాని మోడీ లేదా ఆయన ప్రభుత్వంపై ఒక్క అవినీతి కేసు కూడా లేదు. అవినీతి లేనప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు దశాబ్దాలలో (60 సంవత్సరాలు) ఏదైనా కాలాన్ని చూపించగలరా? లేదు!

మీరు మరియు మీ పార్టీ ప్రజలు పిఎం మోడిని చాయివాలా అని పిలుస్తారు. అవును, అతను టీ అమ్మినట్లు ఒప్పుకున్నాడు. మేము వారి ఆదాయాన్ని మరియు నిజాయితీతో కూడిన జీవితాన్ని ఏదైనా తప్పుగా పరిగణించము. మీ ఆదాయం మరియు జీవనం కోసం మీరు ఏ పని చేశారో మాకు చెప్పగలరా?

నరేంద్ర మోడీ దేశ ప్రయోజనాల కోసం వివిధ దేశాలకు వెళతారు. మీరు ఏ ప్రయోజనం కోసం విదేశాలకు వెళతారో మాకు చెప్పగలరా?

ప్రధాని మోడీ సైనికుల కోసం OROP ను ఆమోదించారు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, హెల్మెట్లు మరియు మా సైనికులకు ఇతర భద్రతా, సైనిక సామగ్రిని కొనుగోలు చేశారు. మీ ప్రభుత్వం వారి కోసం ఏమి చేసింది?

అతను 3 సంవత్సరాలలో 300 మిలియన్లకు పైగా ప్రజలను "జన ధన్ యోజన" లో చేర్చాడు. మీ పార్టీ పదేళ్ల పాలనలో ఇది ఎందుకు సాధ్యం కాలేదు?

ఆడపిల్లలను కాపాడటానికి పిఎం మోడీ "బేటీ బచావో, బేటి పఢావో" ప్రచారాన్ని ప్రారంభించారు. దేశంలో బాలికలను కాపాడటానికి కాంగ్రెస్, లెఫ్ట్, ఆప్, లు ఏమి చేశారు?

దేశంలోని లక్షలాది మందికి లబ్ధి చేకూర్చే "ముద్ర జీవన్ బీమా యోజన" ను ప్రారంభించారు.

దేశ ప్రజల ప్రయోజనాల కోసం, పదేళ్లలో మీ కాంగ్రెస్ ప్లభుత్వంఎన్ని పథకాలను తీసుకువచ్చింది?

సరిహద్దులను రక్షించడానికి పాకిస్తాన్‌లో సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించడానికి సాహస నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సరిహద్దులను రక్షించడానికి మీ పార్టీ ఏం చేసింది?

తమతమ పార్లమెంటులల్లో ప్రసంగించడానికి అమెరికా, యుకె, ఆస్ట్రేలియా, కెనడా, భూటాన్, శ్రీలంక, అఫ్ఘనిస్తాన్, నేపాల్ మరియు జపాన్ ఆయనను ఆహ్వానించారు. ప్రధాని మోడీ కృషి మరియు నాయకత్వాన్ని ప్రశంసించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు, అప్పటి ప్రధానమంత్రి "మౌన మైనపు సింగ్" ని ఎన్ని దేశాలు, ఇలా ఆహ్వానించాయి?

ఏడేళ్లలోనే, మన ప్రధాని ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి అయ్యారు.

"టైమ్స్ పర్సన్ ఆఫ్ ది వరల్డ్" గా పేరు పొందారు.

మీరు 2004 నుండి రాజకీయాల్లో ఉన్నారు. ఇప్పటివరకు ఏమి సాధించారు?

న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో 22,000 మంది ప్రజల ముందు నరేంద్ర మోడీ ప్రకటించారు, "మేము బిచ్చగాళ్ళం కాదూ.. మాది పాములాడించే దేశం కాదు,విశ్వాన్ని ఏలబోయే దేశం.." అని!

రాహుల్! మన దేశకీర్తిని ఇలా స్తుతించే ధైర్యం, స్థైర్యం నీకు ఉందా?

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, మీ కుటుంబ- ప్రభుత్వాలు "పేదరికాన్ని తొలగించు" అని చెప్పడంలోనే బిజీగా ఉన్నాయి, మరియు మనదేశం చాలా పేదదేశం అని ప్రపంచానికి చాటడంలో మాత్రమే విజయం సాధించింది.

విదేశాలలో మనదేశం యొక్క ప్రభావాన్ని మెరుగుపరచడానికి మీరు ఎప్పుడైనా ప్రయత్నించారా?

ప్రతిరంగంలో మీ పార్టీ.. కార్యకర్తల సహకారం కోసం ప్రాకులాడుతూ ఉంటుంది! కానీ.., కేవలం 6సం" లలో, నరేంద్రమోడిజీ...

మీరు 60ఏళ్లగా జపంచేస్తు.. కోరుతూనే ఉండిన "ఆ-మార్పు" ను ఎలా తీసుకురాగలిగారు.

పీఎం మోడీ రోజుకు 18 గంటలు పనిచేస్తారు, సమయమూ, డబ్బు ఆదాచేయడానికే ఫ్లైట్ లోనే నిద్రపోతాడు. రాహుల్! మీరు దేశం కోసం రోజుకు ఎన్ని గంటలు పని చేయగలరు?

ప్రధానికి బలమైన రాజకీయ నేపథ్యం లేదు. ఆయన కృషి, నిబద్ధత, అంకితభావం వల్లనే.దేశప్రధాని అయ్యారు. గాంధీ-ట్యాగ్‌ను వదలిపెట్టి, మీ సామర్థ్యం, బలం, కృషి తో మీరు ఏదైనా సాధించగలిగారా?

18 ఏళ్ళ వయసులో, దేశసేవ చేయడానికి నరేంద్రమోడీ ఇల్లు వదిలి ఆర్ఎస్ఎస్‌లో చేరారు. రాహుల్ గాంధీ 18 ఏళ్ళ వయసులో మీరు ఏమి చేస్తుండినారో చెప్పగలరా?

ఈ దేశంలోని మెజారిటీ పౌరులు ప్రధాని నరేంద్రమోడీ గారి లాగా సాధించాలని కలలుకంటున్నారు. మరి.., ఎంత మంది మిమ్మల్ని అనుసరించాలని, మీలా ఉండాలని కోరుకుంటారు?

ఈ దేశాన్ని నడపడానికి గాంధీ ట్యాగ్ అవసరమే లేదు, కానీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పం, నిబద్ధత ఉన్న ఒక వ్యక్తి అవసరం.

అతనే నరేంద్రమోడీ -జైహింద్

విశాఖ సమాచారమ్
శనివారం 04-05-2024

## నాడు - నేడు - నాగరికత

మనదేశంలో కొంతకాలం క్రితం వరకు పరాయి స్త్రీని తాకడానికే భయపడేవారు ! బస్సులలో ప్రత్యేకంగా ఆడవారి సీట్లు అందుకోసమే కేటాయించారు కూడా !పొరపాటున నిలబడిన మగవారు తగిలినా పెద్ద గొడవ అయ్యేది రణరంగాన్ని తలపించేది !

స్పర్శ వలన కలిగే నష్టాలు తెలుసు కాబట్టి తాకకూడదు అనే నియమం పూర్వం ఏర్పరిచారు !

ఇకలి షేక్ హ్యాండ్ ఇవ్వడం అంటే పాణిగ్రహణమని అర్థం ! అనగా పెళ్ళి అవ్వడం అని అర్థం అందుకే పొరపాటున కూడా షేక్ హ్యాండ్ ఇచ్చేవారుకాదు !

మరి ఇప్పుడు ? అంతా హగ్స్, షేక్ హ్యాండ్స్ కల్చర్ గా మార్చారు. ఇంకా ఘోరమేమిటంటే..!

పెళ్లిపీటల మీద పెళ్లికూతురికి ఆడా, మగా అందరూ షేక్ హ్యాండ్ ఇచ్చేయడమే..!

మధుపర్కాలతో మహాలక్ష్మి సమానురాలు స్థానంలో ఉన్న ఆమెను ప్రతీవాడు, ఫోటోలవాడు వచ్చి ముట్టుకోవడం, పట్టుకోవడం ఏమిటి..?

ఇవన్నీ మాన్పించండి.పిల్లలకు మనం చెపితే అలాగే చక్కగా వింటారు..!

ఓ షేక్ హ్యాండ్ విషయంలో వివేకానందుల వారి ఒక రెస్పాన్స్ ఇలా ఉన్నది..!

బ్రిటిష్ వ్యక్తి :- మీ దేశంలో ఆడువారికి షేక్ హ్యాండ్ ఎందుకివ్వరు..?

స్వామి :- మీరు మీ బ్రిటిష్ యువరాణికి షేక్ హ్యాండ్ ఇవ్వగలరా..?

బ్రిటీష్ వాళ్ళు :- అమ్మో ! అంత సాహసమా !!!! ఆమె యువరాణి కదా..! ఎలాయిస్తాం.






## సనాతన ధర్మ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత : ఎస్ఎస్ఎఫ్



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని,ధర్మ పరిరక్షణ అందరి బాధ్యతని "సమరసతా సేవా ఫౌండేషన్" యలమంచిలి ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. శనివారం నాడు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎర్రవరం దుర్గమ్మవారి ఆలయంలో మండల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో దేవాలయం కేంద్రంగా వారం వారం భజన ,ఏకాదశి నగర సంకీర్తన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి, జరుగుతూ ఉండాలని,తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాల్గనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనరచ రాజాన సత్యన్నారాయణ, దంట్ల రాము, అప్పారావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## విజయ చంద్రకు అడుగడుగునా నీరజనాలు పలుకుతున్న మహిళలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** చంద్రబాబు కు మద్దతిచ్చేందుకు, విజయ్ చంద్ర కు తోడుగా నిలిచేందుకు సిద్ధమైన బలిజిపేట మండలం నారాయణపురం, తుమరాడ, వెంగాపురం,పలగర గ్రామ ప్రజలు మండుటెండలో లెక్కచేయకుండా జోరుగా ప్రచారం చేస్తున్న ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయచంద్ర ,విజయ్ చంద్ర కు అడుగు అడుగునా పూల వర్షం, హారతి పట్టి దిష్టి తీసి మరీ అన్నను దీవించిన గ్రామ ఆడపడుచులు, ప్రజానీకం బలిజిపేట మండలం, నారాయణపురం, తుమరాడ, వెంగపురం,పలగర గ్రామంలో పర్యటించిన పార్వతీపురం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ చంద్ర కు డప్పులు వాయిద్యాలతో కోలాటం నృత్యాల్లో మధ్య ముందుకు నడిచిన విజయ చంద్ర, చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తూ, అభివాదం చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగుతున్న విజయ చంద్ర, భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి సైకిల్ గుర్తుకు, బిజెపి ఎంపీ అభ్యర్థి కమలం గుర్తు కే మీ ఓటు వేయండి అని కోరారు.ఈ కార్యక్రమంలోటిడిపి పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాలనాయడు, మండల పాపినాయుడు, మండల రాధా, బురడా రామ్మోహన్ రావు (రవి), పడాల నారాయణరావు,అలమండ రవణ,వై.ఏ నాయడు, మజ్జి అప్పారావు,గౌరి, రఘు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఓటు = $O_2$**

జీవుల మనుగడకు ప్రాణవాయువు, ప్రజాస్వామ్యం మనుగడకు "ఓటు"

## దోమలు వ్యాప్తి నియంత్రణ కు డ్రై డే కీలకం



**పార్వతీపురం గ్రామీణం, (విశాఖ సమాచారమ్):** దోమల వ్యాప్తి నియంత్రణకు డ్రైడే కీలకమని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. మండలంలో డికె.పట్నం, ఎన్.ములగ గ్రామాల్లో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. సిబ్బందితో కలసి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు పరిశీలించి దోమల లార్వా ఎక్కడైనా వృద్ధి చెందుతుందా అని తనిఖీ చేశారు.అదేవిధంగా జ్వర లక్షణాలతో ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. గ్రీన్అంబాసిడర్స్ కాల్వలో చెత్త తీయడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ తదితర జ్వరాలకు కారణమవుతాయని, కాల్వల్లో చెత్త వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వీటిని లక్ష్యంగా చేసుకొని డ్రైడే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతీ ఒక్కరూ పాటించాలని అక్కడ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష జరిపి డ్రైడే పటిష్ట నిర్వహణకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలన్నారు. డ్రైడే వివరాల ఆన్లైన్ నమోదు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీలు కె. తిరుపతిరావు, శ్రీ లక్ష్మి, కార్యాలయ సిబ్బంది బి. ప్రసాదరావు, హెల్త్ సూపర్ వైజర్ కృష్ణ,వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ బీఎన్బీ జాన్వి కపూర్ భాగస్వామ్యంతో నూతన ఐకాన్‌లు ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆతిధ్యరంగ సంస్థ ఎయిర్ బీఎన్బీ నూతన ఐకాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఇది సంగీతం, చలనచిత్రం, టెలివిజన్, కళ, క్రీడలు మరిన్నింటిలో ప్రపంచంలోని ప్రముఖులచే హోస్ట్ చేయబడిన అసాధారణ అనుభవాల యొక్క కొత్త వర్గం గా నిలుస్తున్నాయి. ఈ చిహ్నాలు ఫెరారీ మ్యూజియంలో, ప్రిన్స్ పర్పుల్ రెయిన్ హౌస్ ను కూడా ఇందులో భాగం చేశారు. బాలీవుడ్ ఐకాన్ జాన్వీ కపూర్ ను బ్రాండ్ అంబాసిడర్ గా ఎయిర్ బీఎన్బీ ఎంపిక చేసింది.

ఎయిర్ బీఎన్బీలో మొదటి 11 చిహ్నాలను ఆవిష్కరిస్తున్నామనీ ఏడాది పొడవునా ప్రపంచవ్యాప్తంగా కొత్త అనుభవాలు వస్తాయనీ ఎయిర్ బీఎన్బీఇండియా జనరల్ మేనేజర్, ఆగ్నేయాసియా, హాంకాంగ్ తైవాన్ అమన్‌ప్రీత్ బజాజ్ అన్నారు.

"ఐకాన్‌లు మాయాజాలం నిజంగా ఊహకు అందని అనుభవాలను జీవితానికి తీసుకువస్తాయన్నారు. ఎయిర్ బీఎన్బీ "ఐకాన్స్ లాంచ్‌లో భాగంగా, ఈ ప్రత్యేక ప్రచారం కోసం జాన్వీ కపూర్‌తో భాగస్వామి అయినందుకు మేము సంతోషిస్తున్నామన్నారు. ఇది జాన్వీ తీరప్రాంత బీచ్ హోమ్‌లో అపూర్వమైన సంగ్రహావలోకనం అందిస్తుందన్నారు.

లాంచ్‌లో భాగంగా, బాలీవుడ్ సూపర్ స్టార్ జాన్వీ కపూర్ చెన్నైలోని తన కుటుంబానికి చెందిన ఎస్టేట్‌కు తలుపులు తెరుస్తోందనీ, తెరపై తన మనోహరమైన ప్రదర్శనలకు పేరుగాంచిన జాన్వీ ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా తన తీరప్రాంత నివాసంలో ఇద్దరు అతిథులతో కూడిన రెండు సెట్లను స్వాగతించనుందన్నారు.

జాన్వీ కపూర్ బీచ్‌సైడ్ ప్యారడైజ్ నాలుగు ఎకరాల నిర్మలమైన బీచ్ ఫ్రంట్‌లో ఉన్న జాన్వీ కపూర్ తీరప్రాంత ఇల్లు ప్రశాంతత వెచ్చదనం యొక్క అభయారణ్యం. ఆమె కుటుంబంతో గడిపిన అనేక చిన్ననాటి వేసవికి ఈ ఇల్లు వేదికగా ఉందన్నారు ఇప్పుడు మొదటిసారి ఎయిర్ బీఎన్బీ అతిథులను ఎంచుకోవడానికి అందు బాటులో ఉంటుందనీ చెప్పారు.

## బంటువాని వలస నుంచి భారీ చేరికలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జగనన్న నాయకత్వంలోనే రాష్ట్రం, తమ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది అన్న నమ్మకంతో ఆయనకు మద్దతుగా జోగారావు అన్నకు తోడుగా నిలిచేందుకు మేమంతా సిద్దంపార్వతీపురం మండలం అడ్డాపుసీల పంచాయతీ పరిధిలో గల బంటువాని వలస గ్రామం నుంచి స్థానిక సర్పంచ్ రామకృష్ణ సారధ్యంలో నేడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సమక్షంలో వైసీపీలోకి పలువురు చేరడం జరిగినది. పార్టీలో చేరిన వారిలో ముఖ్యంగా నాయకులు సింహాచలం, సూర్యనారాయణ, సీతం నాయుడు, కిరణ్, మధులతో పాటు వారికి చెందిన సుమారుగా 60 కుటుంబాలు వైసీపీలో చేరి జగనన్నకు మద్దతుగా నిలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు వారందరికీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి అందరూ కూడా కలిసికట్టుగా పని చేసి మరో 10 రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కష్టపడి పని చేసి వైయస్ జగన్మోహన్రెడ్డి గారిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు కృషి చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంకు కుర్చీల వితరణ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 3వ డివిజన్ పరిధి కుమ్మరపాలెం వద్ద గల ఇండోర్ స్టేడియం కు శుక్రవారం కుర్చీల వితరణ కార్యక్రమం జరిగింది. స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి(ఫాబ్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న ఫాబ్ ప్రతినిధులు స్టేడియం సిబ్బందికి కుర్చీలను అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ వివిధ క్రీడలలో పాల్గొనడానికి వచ్చే క్రీడాకారులు కూర్చోవడానికి తాము కుర్చీలను అందజేశామన్నారు. కార్యక్రమం లో ఫాబ్ ప్రతినిధులు ముసునూరి సూర్య శ్రీనివాస్, కాళ్ళ సన్నీ మారోజు గోపి, నరేంద్ర కుమార్, షటిల్ బాడ్మింటన్ కోచ్ బి వి ఎస్ ఫల్గుణ తదితరులు పాల్గొన్నారు.







# ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోతుందని మీకు తెలుసా!



ఒత్తిడి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఇది జుట్టు రాలే సమస్యలను కూడా కలిగిస్తుందని మీకు తెలుసా? సాధారణంగా, జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ సమస్య. ప్రతి ఒక్కరూ కొన్నిసార్లు ఒత్తిడికి గురికావడం సాధారణం, అది పని లేదా కుటుంబం వల్ల కావచ్చు. ఆ సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రయత్నించండి. అవును, ఒత్తిడి మీ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది లేదా మీ నిద్ర విధానాలను ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కొంటుంటే, జుట్టును తిరిగి పెంచడంలో మీకు సహాయపడే కొన్ని హోం రెమెడీస్ ఇక్కడ ఉన్నాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు తిరిగి పెరగాలంటే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి. ఒత్తిడి మరియు జుట్టు నష్టం జుట్టు రాలడం అనేది అనేక విధాలుగా ఒత్తిడికి సంబంధించినదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఒత్తిడి Telogen Effluvium అనే పరిస్థితిని కలిగిస్తుంది. ఇది ఒక రకమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. ఇది చాలా నెలలు జుట్టు రాలడానికి దారితీస్తుంది. అలోపేసియా అరేటా అనేది తలపై మరియు శరీరంలోని ఇతర భాగాలపై జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఒత్తిడి స్వయం ప్రతిరక్షక ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది కాబట్టి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

ఒత్తిడి కొన్ని రకాల జుట్టు రాలడాన్ని పెంచుతుంది. మీకు ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (మగ లేదా ఆడ బట్టతల) లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వంటి హార్మోన్ లేదా జన్యు సంబంధిత సమస్య ఉంటే, ఒత్తిడి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. జుట్టును పాడు చేస్తుంది పెరిగిన ఒత్తిడి మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోరు. అలాగే జుట్టును లాగడం లేదా కట్టు కోవడం వల్ల జుట్టు మరింత దెబ్బ తింటుంది. జుట్టు రాలడానికి దారితీసే ఇలాంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. కానీ, జుట్టు రాలడం అంతా ఒత్తిడికి సంబంధించినది కాదని నిపుణుడు పేర్కొన్నాడు. ఇతర అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా జన్యుపరమైన అంశాలు కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. ఇంటి నివారణలు ఒత్తిడి-ప్రేరిత జుట్టు నష్టం కోసం ఖచ్చితమైన చికిత్స లేదు. కానీ జుట్టు రాలడానికి చికిత్సలు మరియు ఇంటి నివారణలు ఉన్నాయి. అవి మీ జుట్టు యొక్క స్థితిని మెరుగు పరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి.

**కొబ్బరి నూనె:** కొబ్బరి నూనెలో కొవ్వు, ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణ, తేమను అందిస్తాయి. మరియు ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు మీ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పొడి లేదా దెబ్బతిన్న జుట్టు ఉన్న మహిళలు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. నూనెను జుట్టు మరియు తలకు పట్టించి, కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై తేలిక పాటి షాంపూతో జుట్టును కడగాలి. హెయిర్ డ్యామేజ్ తీవ్రతను బట్టి వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేయవచ్చు.

**కలబంద:** కలబందలో ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు స్కాల్ప్‌కు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. సెన్సిటివ్ లేదా డ్రై స్కాల్ప్ ఉన్న మహిళలు కలబంద జెల్‌ను సహజ కండీషనర్‌గా ఉపయోగించవచ్చు. జెల్‌ను జుట్టు మరియు తలకు అప్లై చేసి, 10 నుండి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి. కనీసం వారానికి ఒకసారి ఇలా చేయండి.

**అర్గన్ నూనె** అర్గాన్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. పొడి జుట్టు ఉన్న మహిళలు అర్గాన్ నూనెను లీవ్‌ఇన్ కండీషనర్‌గా ఉపయోగించవచ్చని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. జుట్టు చివర్లకు కొద్ది మొత్తంలో నూనె రాయండి, నెత్తిమీద చర్మాన్ని నివారించండి మరియు కావలసినప్పుడు జుట్టును విడదీయండి.

**ఉల్లిపాయ రసం:** ఉల్లిపాయ రసంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లిపాయ రసాన్ని ఉపయోగించడానికి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను తరగండి మరియు రసం తీయండి. దీన్ని నేరుగా మీ తలకు పట్టించి 30 నిమిషాల తర్వాత కడిగేయండి. స్కాల్ప్ మసాజ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి మరియు మీ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే గొప్ప మార్గం. ఇది మీ జుట్టుకు పోషణను అందిస్తుంది మరియు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. ఏ విషయంలోనైనా ఒత్తిడికి గురికాకుండా, నిదానంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం అనేది అందరికీ ముఖ్యమైన విషయం. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు సమతుల్య ఆహారం చాలా అవసరం, కాబట్టి మీ ఆహారంలో తగినంత ప్రోటీన్, విటమిన్లు మరియు ఖనిజాలు ఉండేలా చూసుకోండి.

# కాళ్ళ మధ్య దద్దుర్లు ఇబ్బంది పెడుతున్నాయా?



తొడల లోపలి దురద, రాషెస్ ఇబ్బంది పెడుతున్నాయా? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! కొందరికి ఎప్పుడూ తొడల మీద కాళ్ల మధ్య దద్దుర్లు రావడం మనకి తెలిసే ఉండవచ్చు. మీకు దగ్గరగా ఉన్న వ్యక్తులు కూడా ఈ ప్రభావాన్ని కలిగి ఉంటారు. వేసవిలో అధిక వేడి కారణంగా చెమట పట్టడం వల్ల తొడ ప్రాంతంలో ఈ రకమైన దురద వస్తుంది. ఈ దురద కాళ్ల మధ్య ఉండడం వల్ల అంత తేలికగా తగ్గదు. మనం ఆఫీసులో లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నప్పుడు, ఈ ప్రాంతంలో దురద ఒక రకమైన అసౌకర్యాన్ని కలిగిస్తుంది. తొడల దురదను వదిలించు కోవడానికి జామకాయ సహాయ పడుతుంది. కొబ్బరి నూనెను జామకాయ తొక్కతో కలిపి దురద ఉన్న ప్రదేశంలో రాయండి. మరో రెండు రోజుల్లో దురద మాయమ వుతుంది. ఆవాల నూనె, నీరు మరియు నిమ్మ నిమ్మరసం, ఈ మూడిటిని కలిపి గ్రైండ్ చేసి ఆ పేస్టును దురద ఉన్న ప్రదేశంలో రాస్తే దురద వెంటనే మాయమవుతుంది. కొత్తిమీర ఆకులు 20 గ్రాముల ఆకుకూరల ఆకులను 100 గ్రాముల నీటిలో ఉడకబెట్టండి. తొడ దురదగా ఉన్నప్పుడు ఈ నీటితో ఆ ప్రాంతాన్ని కడగాలి. ఆకుకూరల ఆకులను చూర్ణం చేసి దురద ఉన్న చోట రాసుకుంటే మూలాల్లోని దురద నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. నిమ్మ మరియు అరటిపండు శరీరానికి చాలా మేలు చేసే ఆహారం. వివిధ వ్యాధులకు కూడా ఇది అద్భుతమైన ఔషధం. దురద ఉన్న ప్రదేశంలో నిమ్మరసం మరియు అరటిపండు మిశ్రమాన్ని అప్లై చేయడం వల్ల దురద త్వరగా నయమవుతుంది. కొబ్బరినూనె, నిమ్మరసం కలిపి దురద ఉన్న చోట అప్లై చేసి చేతులతో మృదువుగా మసాజ్ చేయాలి. ఇది దురదను వేగంగా నయం చేస్తుంది. చర్మ వ్యాధులకు సింపుల్ రెమెడీస్ దురద, తామర, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులు ఎవరికైనా రావచ్చు. వీటన్నింటికీ సహజ సిద్ధమైన నివారణలు మంచి ఫలితాలను ఇస్తాయి. దీనికి ఆవు నెయ్యి చక్కటి పరిష్కారం. క్యాన్సర్-పోరాట గుణాలను కలిగి ఉన్న ఆవు నెయ్యి ఈ పరిస్థితికి సరైన ఔషధం. నెయ్యి ఎంత పాతదైతే అంత పుల్లగా ఉంటుంది. మరియు చాలా విలువైనది. పాత నెయ్యి చాలా పుల్లగా ఉంటుంది మరియు వివిధ చర్మ వ్యాధులకు పరిష్కారాన్ని ఇస్తుంది. నెయ్యి ఎలా ఉపయోగించాలి? తామర వంటి పరిస్థితులకు నెయ్యి ఒక వరం. ఆవు నెయ్యి ఎంత సేవించినా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవు, దానికి బదులు రకరకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఒత్తిడి వంటి రుగ్మతలకు, 10 గ్రాముల ఎండుమిర్చి, పసుపు సీసం, గాల్వనైజ్డ్ సాల్మన్ మరియు నెయ్యిలో కలపండి.ఈ మిశ్రమాన్ని తామర ప్రభావిత ప్రాంతంలో రోజుకు 3-4 సార్లు రాయండి. రాబోయే కొద్ది రోజుల్లో తామర పూర్తిగా మాయమవుతుంది. ఈ రకమైన స్కిన్ ఇన్ఫెక్షన్ సకాలంలో చికిత్స చేయకపోతే వివిధ తీవ్రమైన పరిణామాలకు కారణమవుతుంది. ఈ రకమైన ఇన్ఫెక్షన్ ముఖ్యంగా జననేంద్రియాలు లేదా చంకలు వంటి దాచిన ప్రదేశాలలో సంభవించినప్పుడు మరింత తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. తడి బట్టలు, గట్టి బట్టలు, చెమట, సబ్బు మొదలైన వాటి వల్ల ఈ వ్యాధులు వస్తాయి. ఈ ఇన్ఫెక్షన్ వల్ల చర్మం ఎర్రగా, దద్దుర్లు, దీర్ఘకాలం దురదగా మారుతుంది. ఒకసారి ఇన్ఫెక్షన్ వ్యాపిస్తే, అది నయం కావడానికి చాలా సమయం పడుతుంది.

# పిగ్మెంటేషన్ నుండి దూరంగా ఉండండిలా!



PIGMENTATION

వేసవి కాలంలో మీ నుదిటిపై హైపర్పిగ్మెంటేషన్ సమస్య తరచుగా పెరుగుతుంది. దీనికి అతి పెద్ద కారణం ఈ సీజన్‌లో ప్రకాశవంతమైన సూర్య కాంతి తాకడం లేదా పదేపదే చెమట తుడుచుకోవడం. మధుమేహం సమస్య ఉన్నవారిలో నుదురు రంగు కూడా నల్లగా ఉండే అవకాశం ఉంటుంది. నుదిటి యొక్క ముదురు రంగును తేలికగా చేయడానికి, మీరు అనేక సహజ నివారణలు చేయవచ్చు. ఇవి నుదురు నలుపును తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ నివారణలు వెంటనే వాటి ప్రభావాన్ని చూపించవని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం, కానీ క్రమంగా చూడవచ్చు. కాబట్టి నుదుటిపై ఉన్న నల్లదనాన్ని తొలగించడానికి కొన్ని సహజసిద్ధమైన ప్రయత్నాలను ఇక్కడ మీకు చెప్పబోతున్నాం, ఆ తర్వాత మీరు నుదుటిపై ఉన్న నలుపును తొలగించుకునే ప్రయత్నం చేయవచ్చు. క్రింది చిట్కాలలో అందరికీ అన్నీ నప్పకపోవచ్చు. దయచేసి మీ చర్మ తత్వాన్ని బట్టి ఇవి మీకు సరిపడతాయో లేదో తెలుసుకుని వాడగలరు.

నుదురు నలుపును పోగొట్టే రెమెడీస్

1. **నిమ్మరసం:** నిమ్మరసం సహజ బ్లీచింగ్ ఏజెంట్ యొక్క లక్షణాలను కలిగి ఉంది, ఇది మీ చర్మాన్ని కాంతివంతం చేయడంలో సహాయపడుతుంది. దీన్ని ఉపయోగించడానికి, మీరు చేయాల్సిందల్లా తాజా నిమ్మకాయను పిండి, దాని రసాన్ని తీయండి. దాన్ని తర్వాత మీ నుదిటిపై అప్లై చేసి 15 నుండి 20 నిమిషాల పాటు అలాగే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

2. **కలబంద** కలబందలో చర్మాన్ని కాంతివంతం చేసే గుణాలు ఉన్నాయి, దీని కారణంగా నుదిటిపై నల్ల మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు చేయాల్సిందల్లా తాజా కలబంద జెల్‌ను మీ నుదిటిపై అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత నీటితో కడగాలి.

3. **టమోటా రసం:** టొమాటో జ్యూస్‌లో ఉండే సహజసిద్ధమైన యాసిడ్స్ చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయ పడతాయి. మీ నుదిటిపై టొమాటో రసాన్ని అప్లై చేసి 1 నిముషం అలాగే ఉంచి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి.


4. **పసుపు:** పసుపును సహజ చర్మ కాంతివంతంగా పిలుస్తారు. దీన్ని ఉపయోగించడం వల్ల మీ నుదుటిపై ఉన్న నల్లదనాన్ని తొలగించుకోవచ్చు. మీరు చేయాల్సిందల్లా ఒక చెంచా పాలలో చిటికెడు పసుపు పొడిని కలిపి నుదుటిపై రాయండి. దీని తర్వాత, కాసేపు ఇలా ఆరనిచ్చి, 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడగాలి.

5. **బంగాళాదుంప రసం:** బంగాళా దుంపలలో సహజమైన బ్లీచ్ ఏజెంట్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయ పడతాయి. ఒక పచ్చి బంగాళా దుంపను తురుమి, దాని రసాన్ని తీయండి. తర్వాత ఈ రసాన్ని మీ నుదుటిపై సర్క్యులర్ మోషన్‌లో అప్లై చేసి 2 నిమిషాల పాటు మసాజ్ చేసి 1 నిమిషం తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

6. **పెరుగు:** పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది, ఇది టానింగ్‌ను తొలగించడంలో మంచి ప్రభావాన్ని చూపుతుంది. ఇది చర్మానికి మెరుపును కూడా తెస్తుంది. పెరుగును నుదుటిపై రాసి తేలికపాటి చేతితో మసాజ్ చేసి అరగంట పాటు ఉంచిన తర్వాత కడిగేయాలి.

7. **నూనె:** టానింగ్‌ను తొలగించడంలో నూనెలు కూడా ప్రభావవంతంగా ఉంటాయి. నూనెలు చర్మాన్ని శుభ్రపరిచే అనేక రకాల కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటాయి. హైపర్‌పిగ్మెంటేషన్‌ను తగ్గించడానికి నూనెలను కూడా పూయవచ్చు. కొబ్బరినూనె, ఆలివ్ నూనె కలిపి నుదుటిపై రాసుకుని మర్దన చేసి కడిగితే మంచి ఫలితం ఉంటుంది. ఇది వారానికి 3 నుండి 4 సార్లు వర్తించవచ్చు. వీటిని వాడాకా ముఖాన్ని సబ్బుతో మాత్రం కడకండి. బియ్యంపిండిని వాడండి.

# ఆరోగ్యం గురించి నిజాలని నమ్మేవన్నీ అపోహలే, ...?



ఆరోగ్యం విషయం వచ్చే సరికి చాలా మంది చాలా రకాల సలహాలు ఇస్తుంటారు. కడుపు మంటగా ఉందని, ఉబ్బరంగా ఉందని, జలుబు చేసిందని చెబితే చాలు రకరకాల చిట్కాలను టకటకా చెప్పేస్తుంటారు. అందులో చాలా వరకు మంచి ఫలితాలను ఇస్తాయి కూడా. అలాగే ఆరోగ్యం విషయంలో చాలా మంది అవగాహన ఉన్నప్పటికీ కొన్ని అపోహలను కూడా నిజమని నమ్మేస్తుంటారు. దెబ్బలు తగిలితే అవి తినొద్దు ఇవి తినొద్దు, ఆ ఫుడ్స్ తింటే ఈ రోగం వస్తుంది అంటూ చాలానే చెబుతుంటారు. అయితే చాలా మంది నిజమని నమ్మే కొన్ని అపోహలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. డయాబెటిస్‌పై ఇవన్నీ అపోహలు మాత్రమే, నిజమని నమ్మొద్దు

1.వెజిటేరియన్స్‌కు తగినంత ప్రోటీన్ అందదు: ఇందులో ఎంతమాత్రం నిజం లేదు. శాకాహారులు కూరగాయలు, ఎండు బఠానీలు, బీన్స్, చిక్‌పీస్, కిడ్నీ బీన్స్, తృణధాన్యాలు, గింజలు, విత్తనాలు, సోయా ఉత్పత్తులు సహా అనేక రకాల ఆహారాలు తినడం ద్వారా తగినంత ప్రోటీన్ తీసుకుంటారు. మాంసంలో మాత్రమే ప్రోటీన్ ఉంటుంది, కూరగాయల్లో, తృణధాన్యాల్లో ఉండదు అనుకోవడం తప్పు. అలాగే శాకాహారులు కాల్షియం, ఐరన్, విటమిన్ బి12, డి వంటి ఇతర పోషకాల కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ముఖ్యం.


**2. చాక్లెట్లు, ఫ్రైడ్ ఫుడ్స్ తింటే మొటిమలు వస్తాయి:** చర్మం కింద ఉండే ఆయిల్ గ్రంథులు సెబమ్ అనే పదార్థాన్ని ఎక్కువగా ఉత్పత్తి చేసినప్పుడు మొటిమలు ఏర్పడతాయి. ఇది సాధారణంగా చర్మాన్ని లూబ్రికేట్ గా ఉంచడానికి సహాయపడుతుంది. అయితే అధికంగా ఉత్పత్తయ్యే సెబమ్, మృత చర్మ కణాలు చర్మ రంధ్రాలను మూసివేసినప్పుడు, ఆ ప్రాంతంలో చికాకు, వాపు, ఎర్రగా మారుతుంది. సెబాకౌస్ గ్రంథులు హార్మోన్ల కారణంగా అధిక సెబమ్ ను ఉత్పత్తి చేస్తాయి. ఇతరుల కంటే టీనేజర్లలో మొటిమలు ఎక్కువగా కనిపించడానికి అదే కారణం. అలాగే కొన్ని సందర్భాల్లో ఒత్తిడి, జెనెటిక్స్ కూడా కారణం కావొచ్చు. అంతే కానీ చాక్లెట్లు, ఫ్రైడ్ ఫుడ్స్ తింటే మొటిమలు వస్తాయన్నది అపోహ మాత్రమే.

**3. చేతి వేళ్లు విరవడం వల్ల అర్థ్రైటిస్ వస్తుంది:** చేతి వేళ్లు విరవడం అదే మెటికలు వేయడం వల్ల అర్థ్రైటిస్ (కీళ్ల నొప్పులు ) వస్తాయని కొందరు నమ్ముతుంటారు. చేతి వేలి జాయింట్లలో సైనోవియన్ అనే ద్రవం ఉంటుంది. దీంట్లో ఒకరకమైన గ్యాస్ ఎప్పటికప్పుడు నిండిపోతుంది. దీంతో చేతి వేళ్లను విరిచినప్పుడు గ్యాస్ ఒక్కసారిగా తొలగిపోవడం వల్ల టిక్ అనే శబ్దం వస్తుంది. తరచూ ఇలా చేతి వేళ్లను విరవడం వల్ల మృదులాస్థి దెబ్బతింటుందని వైద్యులు చెబుతున్నారు. అయితే దీని వల్ల కీళ్లనొప్పులు (అర్థ్రైటిస్) వస్తుందన్న ఆధారాలేవీ లేవు.

**4. ఆస్తమా ఉన్న వాళ్లు వ్యాయామం చేయవద్దు:** ఆస్తమా ఉన్న వాళ్లు వ్యాయామం చేయకూడదని చాలా మంది అంటారు. అయితే ఏరోబిక్ లాంటి వ్యాయామాలు చేయడం వల్ల శ్వాస రేటు పెరుగుతుంది. క్రమంగా ఈ స్థాయిని పెంచుతూ పోతే ఊపిరితిత్తుల శక్తిని మెరుగు పరుస్తుంది. రన్నింగ్ లాంటి వాటికి దూరంగా ఉండటం మంచిదే కానీ పూర్తిగా వ్యాయామం చేయకపోవడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. నడక, సైక్లింగ్, స్విమ్మింగ్, బేస్ బాల్, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ వంటి (ఎక్సర్‌సైజ్ ఇండ్యూస్డ్ ఆస్తమా)ని ప్రేరేపించే అవకాశం తక్కువగా ఉన్న అనేక క్రీడలు ఉన్నాయి.

**5. స్పైసీ ఫుడ్స్ వల్ల అల్సర్ వస్తుంది:** స్పైసీ ఫుడ్స్ వల్ల అల్సర్ వస్తుంది అనడం కొంత వరకు తప్పే. పెప్టిక్ అల్సర్ కేసుల్లో దాదాపు మూడింట రెండు వంతులు హెలికోబాక్టర్ పైలోరీ వల్ల వస్తాయి. యాస్పిరిన్ వంటి యాంటీ ఇన్ఫమేటరీ డ్రగ్స్ తీసుకోవడం, లేదా పొగాకు తాగడం, ఆల్కహాల్ సేవించడం వంటివి అల్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. అయితే మసాలా అహారాలు, స్పైసీ ఫుడ్స్ తినడం వల్ల అప్పటికే ఉన్న అల్సర్ ఎక్కువ అవుతుంది తప్ప కొత్తగా అల్సర్ రాదు.

# నెల్లూరు చేపల పులుసు - ఆంధ్రా స్టైల్ ఫిష్ కర్రీ



ఆంధ్రా రుచులంటే అందరికీ చాలా ఇష్టం. ముఖ్యంగా నాన్ వెజ్ వంటలు. ముఖంగా కొంచెం కారంగా తినాలనుకునే వారికి నెల్లూరు వంటకాలు స్పెషల్‌గా ట్రీట్ చేస్తాయి. ఇక ప్రాంతాల వారీగా తీసుకుంటే ఒక్కొక్కో జిల్లాకు ఒక్కో ప్రత్యేకమైన వంట ప్రసిద్ధి చెంది ఉంటుంది. ఉదాహరణకు గుంటూరు చికెన్, కాకినాడ కాజా, రాయలసీమ నాటుకోడి పులుసు, నెల్లూరు చేపల పులుసు ఆహా ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. అందుకే చాలా మందికి ప్రాంతీయ వంటకాలంటే చాలా ఇష్టం. ఈ రోజు మనం నెల్లూరు చేపల పులుసు గురించి తెలుసుకుందాం ఈ నెల్లూరు చేపల పులుసు వంటకాన్ని మనం ఇంట్లోనే తయారుచేసుకోవచ్చు . దీన్ని ఇంట్లో అందరూ ఇష్టపడతారు. నెల్లూరు చేపల పులుసు పచ్చిగా, కారంగా, నోరూరిస్తూ, రుచిగా బాగుంటుంది. అసలు నెల్లూరు చేపల పులుసు వంటకంలో మిరియాలు మరియు కొత్తిమీర ఉండవు, కానీ చాలా వంట పుస్తకాలలో దాని గురించి ప్రస్తావించబడింది. మాంసాహార వంటలు నెల్లూరు చేపల పులుసు - ఆంధ్రా స్టైల్ ఫిష్ కర్రీ

**తయారు చేయుటకు పట్టే సమయం:** 10 నిమిషాలు, వంటకు పట్టే సమయం: ఒక గంట, మొత్తం సమయం 1:10ని॥లు. ఐదుగురికి సరిపడా వంట.

కావలసినవి: 4 టేబుల్ స్పూన్లు అల్లం, (ఇండియన్ నువ్వులు) నూనె, 1/4 టీస్పూన్ ఆవాలు, 1/4 టీస్పూన్ జీలకర్ర గింజలు, 1/4 టీస్పూన్ మెంతి గింజలు, 3 ఎండు ఎర్ర మిరపకాయలు, 3 రెమ్మలు కరివేపాకు, 8 లవంగాలు, తరిగిన వెల్లుల్లి, 4 పచ్చిమిర్చి, 15-20 చిన్న ఉల్లిపాయలు (చిన్న ఉల్లిపాయలు), 1 నిమ్మ సైజు చింతపండు, 6 చాలా పండిన టమోటాలు, 1 టీస్పూన్ పసుపు పొడి, 2 టీస్పూన్లు ఎర్ర మిరప పొడి, 3 టీస్పూన్లు ధనియాల పొడి (ధనియా), 1.5 టీస్పూన్ ఉప్పు, ఎముకలతో 500 గ్రాముల మంచినీటి చేప, 4 కప్పుల నీరు, స్పైస్ పౌడర్ కోసం: 1/8 టీస్పూన్ మెంతి గింజలు 1/4 టీస్పూన్ ఆవాలు, 1 టీస్పూన్ జీలకర్ర గింజలు, 1 టీస్పూన్ కొత్తిమీర గింజలు, 1 టీస్పూన్ నల్ల మిరియాలు **తయారీ విధానం:** 1. పాన్‌లో 6-8 టేబుల్ స్పూన్ల అల్లం (నువ్వులు) నూనె వేసి వేడి చేయండి. నూనెతో వేడి అయ్యాక అందులో ఆవాలు, జీలకర్ర, మెంతులు, ఎండు మిరపకాయలు మరియు కరివేపాకు జోడించండి. కరివేపాకు కరకరలాడే వరకు వేయించాలి. 2. సన్నగా తరిగిన వెల్లుల్లి, తరిగిన పచ్చిమిర్చి మరియు సన్నగా తరిగిన ఉల్లిపాయలు (చిన్న ఉల్లిపాయలు) జోడించండి. మీ అభిరుచికి అనుగుణంగా పచ్చిమిర్చి జోడించండి. అవి లేత గోధుమరంగు వచ్చేవరకు వేయించాలి. మీరు జింజిలీ ఆయిల్ ఉపయోగిస్తుంటే నూనె బుడగలా వస్తుంది. పర్లేదు. 3. పెద్ద నిమ్మకాయ సైజు చింతపండును 2 కప్పుల వేడి నీటిలో నానబెట్టండి. ఇది 20 నిమిషాలు నాననివ్వండి. చింతపండును బాగా పిండుకుని గుజ్జులా చేసుకోవాలి. విత్తనాలను వదిలించుకోవడానికి గుజ్జును వడకట్టండి. పక్కన పెట్టండి. 4. బ్లెండర్లో 6 టమోటాలు పేస్ట్ చేస పక్కన పెట్టండి. 5. టొమాటో ప్యూరీ మరియు చింతపండు గుజ్జు జోడించండి. ఒక టీస్పూన్ పసుపు పొడి, 2 టీస్పూన్ల ఎర్ర కారం పొడి మరియు 3 టీస్పూన్ల ధనియాల పొడి (ధనియా) జోడించండి.

నిష్పత్తి 1:2:3. ఉప్పులో కలపండి. మరో 2 కప్పుల నీరు కలపండి. 6. గ్రేవీని ప్రతి 5 నిమిషాలకు ఒకసారి కదిలిస్తూ తక్కువ మంట మీద 30 నిమిషాలు ఉడికించండి. 30 నిమిషాల తర్వాత నూనె పైకి తేలడం ప్రారంభమవుతుంది. గ్రేవీ ఉడికిందనడానికి ఇది ఖచ్చితంగా సంకేతం. 7. అందులో చేప ముక్కలను వేసి తక్కువ మంట మీద 7-8 నిమిషాలు ఉడికించాలి. చేప బాగా ఉడికి మంచి వాసన వస్తుంది. 8. చేపలు ఉడుకుతున్నప్పుడు, కూర కోసం మసాలా పొడిని తయారు చేద్దాం. ఒక భారీ పాన్ వేడి చేసి, మెంతులు, జీలకర్ర, కొత్తిమీర, ఆవాలు మరియు ఎండుమిర్చి వేసి 5 నిమిషాలు చిన్న మంటపై పొడిగా వేయించండి. 9. తక్కువ మంట కీలకం. తొందర పడవద్దు. అంతా పాప్ అవ్వడం మరియు బ్రౌన్ రంగులోకి వచ్చే వరకు డ్రై రోస్ట్ చేయండి. వేడి నుండి తీసివేసి ఒక ప్లేట్ మీద చల్లబరచండి. మిశ్రమం చల్లారిన తర్వాత చాలా మెత్తగా మెత్తగా రుబ్బుకోవాలి. 10. పాన్ కు పొడిని జోడించండి. ఒక నిమిషం మంట తగ్గించి పెట్టుకోండి. అన్నంతో వేడిగా సర్వ్ చేయండి.

# పోలింగ్ సమయాన్ని రెండు గంటలు పెంచండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో మే 13 న జరగనున్న ఎంపీ, ఎమ్మెల్యే ల సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని రెండు గంటలు పెంచాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు లేఖ రాసామని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో లేఖను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండల తీవ్రతను గుర్తించి ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని,ఓటు వేయడానికి వచ్చే వృద్ధుల పరిస్థితి ని అధికారులు అంచనా వెయ్యాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని ఒక్కో పోలింగ్ కేంద్రంలో సుమారు 15 వందలమంది కి ఓటు వేసే అవకాశం ఉందని ఎండకి తట్టుకోలేక సాయంత్రం వచ్చే ఓటర్లు తో పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీ పెరిగేకొద్దీ సిబ్బందికి ఇబ్బందులు పెరుగుతాయని,అందుకే సమయం పెంచాలని,కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే తెలంగాణా లో ఒక గంట పెంచిందని భీశెట్టి గుర్తు చేశారు,

**వలంటీర్లు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు చర్యలు తీసుకోండి!**

రాష్ట్రంలోని కొంతమంది వలంటీర్లు అధికార పార్టీకి ప్రచారం చెయ్యడంలో భాగంగా విచ్చలవిడిగా బాధ్యత మరిచి ప్రవర్తిస్తున్నారని, ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తుమ్మపాల మాజీ ఎంపిటిసి జనసేన నాయకుడు కనుబుడ్డి నరసింగరావు,పౌర వేదిక ప్రతినిధి కొలసాని రమణ,గ్రామీణ వైద్యుల సంఘం నాయకుడు ఆడారి శ్రీనివాసరావు, సాలపు మధు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ గెలుపు ఖాయం... ఆళ్ల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి పరిధిలోని 81 వ వార్డ్ లో కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు ల నేతృత్వంలో సుమారు నెల రోజులుగా నిర్వహిస్తున్న వైసిపి గడప గడప కు ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి విశేషంగా స్పందన లభిస్తోందని వైకాపా అనకాపల్లి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు అన్నారు. విస్తృతంగా జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, పార్లమెంట్ పరిశీలకులు బీశెట్టి వెంకట సత్యవతి, మలసాల భరత్ సతీమణి నివేదితా, మలసాల భరత్ సోదరి మాధురి పాల్గొన్నారనీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రతి ఒక్కరు మరల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే రావాలని వాలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ కొనసాగాలని సంక్షేమ పథకాల వారధి అభివృద్ధి ప్రదాత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమని, వైఎస్సార్ ప్రభుత్వమంటే పేద ప్రజల ప్రభుత్వమని వెళ్లిన ప్రతిచోట ప్రజలు హారతిలిచ్చి నీరాజనాలు పడుతున్నారని అన్నారు. 81 వ వార్డ్ పరిధిలో అత్యధిక మెజారిటీ ఖాయమని అతి త్వరలోనే మరలా జగనన్న ప్రభుత్వం ఏర్పడటం తథ్యం అన్నారు. అలాగే పార్టీ శ్రేను లంతా రానున్న పది రోజులు అలుపెరగని సైనికుల లా కష్టపడి మలసాల భరత్ ని , బూడి ముత్యాల నాయుడు ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# జగన్ గ్రాఫ్ దారుణంగా పడిపోతోంది.. : రఘురామకృష్ణరాజు



ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై రాష్ట్ర ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని... వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించిన తర్వాత జగన్ గ్రాఫ్ దారుణంగా పడిపోయిందని నర్సాపురం ఎంపీ, ఉండి టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణరాజు అన్నారు. నరసాపురం, గుంటూరు లోక్ సభ నియోజక వర్గాల పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందని చెప్పారు. ఫ్లాష్ సర్వేలో కూడా ఇదే తేలిందని అన్నారు. కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందుతారని చెప్పారు. జగన్ పని అయిపోయిందని అన్నారు. ఉండి నియోజకవర్గం పెదఅమిరంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఐదేళ్ల జగన్ పాలనలో కుటుంబ నిర్వహణ కూడా భారంగా మారిపోయిందని... దీంతో, జగన్ ను మహిళలు కూడా వ్యతిరేకిస్తున్నారని రఘురాజు అన్నారు. ఉద్యోగులు, యువత, రైతులు, వ్యాపార వర్గాల్లో జగన్ పై తీవ్ర వ్యతిరేకత ఉందని చెప్పారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... ఈ ఐదేళ్లలో ప్రతి ఒక్కరినీ మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి పరిశ్రమలు కూడా రాకుండా చేసింది జగనే అని అన్నారు. సొంత చెల్లెలు షర్మిల అడిగిన ప్రశ్నలకు జగన్ సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మే 6 నుండి జీ తెలుగులో సరికొత్త సీరియల్ జానకి రామయ్యగారి మనవరాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రేమ, బాధ్యతల నడుమ సాగే సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జానకి రామయ్యగారి మనవరాలు, అనురాగం, ఆప్యాయతల నడుమ పెరిగి తన అభిరుచికి తగిన అమ్మాయి కోసం వెతికే అబ్బాయి, కుటుంబ బాధ్యతల్లో తలమునకలైన అమ్మాయి మధ్య సాగే అందమైన ప్రేమకథగా ఈ సీరియల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆకట్టుకునే కథతో రానున్న జానకి రామయ్యగారి మనవరాలు, మే 6న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో జానకి రామయ్యగారి మనవరాలు సీరియల్ కథ తరతరాల నుంచి వస్తున్న మిఠాయి వ్యాపారం చేస్తున్న ఉత్తమ్ (రాజీవ్) చుట్టూ తిరుగుతుంది. తీవ్రమైన కుటుంబ కలహాలు, బాధాకరమైన గతం కారణంగా ఉత్తమ్ నానమ్మ (ఫాతిమా బాబు), తల్లి, మేనత్త, అత్త తమ ఆశలన్నీ, కలలన్ని ఉత్తవమ్ పై రుద్దుతారు. ఎంతో అప్యాయంగా పెంచిన ఆ నలుగురు మహిళలను తన తల్లులుగానే భావిస్తాడు ఉత్తమ్ అందరూ కలిసి ఉత్తమ్ ను మంచి వ్యక్తిగా, నిజాయతీపరుడిగా పెంచుతారు.

ఉత్తమ్ గుణవంతుడైన యువకుడిగా, ఏ అమ్మాయికైనా సరిపోయే ఆదర్శ కొడుకుగా ఎదుగుతాడు.. ఉత్తమ్ కి సరిపోయే అమ్మాయిని వెతకడం ప్రారంభిస్తారు అతని కుటుంబ సభ్యులు.అందులో ఎదురయ్యే మలుపులు తెలియాలంటే తెలుగులో మే 5న ప్రారంభం కానున్న జానకి రామయ్యగారి మనవరాలు సీరియల్ తప్పకుండా చూడాల్సిందే!

కుటుంబం, ప్రేమ మధ్య సాగే ఆసక్తికర కథాంశంతో సాగే జానకి రామయ్యగారి మనవరాలు జీ తెలుగు వీక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సీరియల్లో రాజీవ్, సంగీత ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ఫాతిమా బాబు, రాజశేఖర్, అర్చన, జాకీ, కల్యాణ్ ప్రసాద్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే జానకి రామయ్యగారి మనవరాలు సీరియల్ మీరూ తప్పక చూడండి!

భావోద్వేగాల సమాహారంగా సాగే సరికొత్త సీరియల్ జానకి రామయ్యగారి మనవరాలు.. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2:30గం మీ జి తెలుగులో మే 6 న ప్రారంభం.. తప్పక చూడండి!

# తెలుగు కథకు గులాబీ అత్తరు పరిమళాలద్దిన శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి'



ఆయన సంస్కృతాంధ్ర భాషలు రెండిటిలోనూ మహా పండితుడు .సంస్కృతంలో తప్ప తెలుగులో రాయటం అంటేనే ఎంతో చిన్న చూపు చూసే రోజులలో... తెలుగులో అలతి అలతి పదాలతో, అందమైన సన్నివేశాలతో, అద్భుతమైన సంభాషణల ద్వారా ఆయా పాత్రల హావ భావాలను అమోఘంగా చిత్రిస్తూ శాశ్వతంగా నిలబడి పోయే కథలు అల్లి తెలుగువారికి సమర్పించిన కథా చక్రవర్తి ఆయన!

ఆత్మగౌరవాన్ని నిలుపుకునేందుకు, తను నమ్మిన సత్యాన్ని ఆచరించేందుకు -ఏనాడూ, ఎవరికీ తలవంచని ధీరోదాత్తుడు ఆయన!

ఆయన రాసిన వడ్ల గింజలు, కలుపు మొక్కలు, గులాబీ అత్తరు లాంటి కథలు అన్నీ నేటికీ తెలుగు కథా తోటలో సువాసనలు వెదజల్లుతూనే ఉన్నాయి!

ఆ కథా చక్రవర్తే.... శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి!.

పండిత వంశంలో లక్ష్మీపతి సోమయాజులు, మహాలక్ష్మి సోదెమ్మ దంపతులకు 1891 ఏప్రిల్ 23న తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం దగ్గరలోని పాలమూరు గ్రామంలో జన్మించినా, తర్వాత స్థిర నివాసం మాత్రం రాజమహేంద్రవరమే అయింది.

బాల్యంలో శ్రీధర్భా బైరాగి శాస్త్రి దగ్గర సంస్కృత కావ్యాలు వల్లెవేసినా, శ్రీపాద వారి మనసు మాత్రం అన్నివేళలా తెలుగు భాష మీదనే ఉండేది.

అప్పటికే తెలుగుదేశాన్ని తమ కవిత్వంతో ఒక ఊపు ఊపుతున్న వారు తిరుపతి వెంకటకవులనబడే దివాకర్ల తిరుపతి శాస్త్రి గారు, చెళ్ళపిళ్ళవెంకట శాస్త్రి !

ఇంకో వంక పీఠికాపుర సంస్థాన కవులైన వెంకట రామకృష్ణ కవులు!

'వీరిలో ఎవరి దగ్గర శిష్యరికం చేయాలా?' అనే మీమాంస తో చాలా రోజులు గడిపారు శ్రీపాద వారు. ఎందుకంటే అప్పటికే ఆ జంట కవుల జంటలు రెండూ ఒకరి మీద ఒకరు కత్తులు దూసుకుంటున్నారు! ఇరువర్గాలూ బలమైనవే! ఎవరి గొప్పతనాలు వారికి ఉన్నాయి! ఎవరి శిష్య పరమాణువులు వారికి ఉండేవారు. ఒకరికి శిష్యరికం చేస్తే రెండోవారు దానికి విరోధగణంలో చేరినట్టే లెక్క !!చివరికి ఎలాగైతేనేం, శ్రీపాదవారు వెంకట రామకృష్ణ కవుల్ని ఆశ్రయించారు. వారు కూడా శ్రీపాదవారిని ఎంతో ప్రేమతో శిష్యునిగా స్వీకరించారు.

కొంతకాలం గడిచిన తర్వాత ఓ సందర్భంలో తిరుపతి వెంకట కవులు రాసిన పాణిగ్రహణం, శ్రవణానందం అనే పుస్తకాల లోని కొన్ని తప్పులను ఉటంకిస్తూ శ్రీపాద వారు ఓ చిన్న పుస్తకం రాశారు.

ఆ పుస్తకం అఘమేఘాల మీద తిరుపతి వెంకట కవులకు చేరనే చేరింది! స్వభావ సిద్ధంగా వారు ఇరువురూ సౌమ్యులే అయినా... తిరుపతి శాస్త్రి గారిది ఏనుగు సౌమ్యత! వెంకట శాస్త్రి గారిది సింహం సౌమ్యత!!

అప్పటికే తెలుగు నాట తమ కవితా వైదుష్యంతో వీర విహారం చేస్తున్న చెళ్ళపిళ్ళ వారి దృష్టిలో, ఇవి ఆంజనేయులు వారి ముందు కుప్పిగంతులు కావా?.. మరి !!ఈ కుప్పిగంతుల్ని ఆయన సహిస్తారా?!కొన్ని నెలల తర్వాత ఆయనకు అటువంటి సమయం చిక్కనే చిక్కింది! ఓ సాయంకాలం రాజమండ్రి స్టేషన్ నుంచి శ్రీపాద వారు వడివడిగా బజారు వైపుకు నడిచి వెళుతున్నారు. అంతలో," మీరేనా శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారు?" అంటూ సింహ గర్జన లాంటి పిలుపుతో, ఎర్ర శాలువా భుజాన వేసుకున్న ఒకాయన అక్కడికి వచ్చి," నేను చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి నండీ..." అంటూ మాటలు ఆపారు.శాస్త్రి గారి కంటే వయసులో ఎంతో చిన్నవారైన శ్రీపాద వారు వినయంగా, "నమస్కారం!" అన్నారు.సమాధానంగా, చెళ్ళపిళ్ళవారు ఆశీర్వదించలేదు సరి కదా, తిట్లు లంకించుకున్నారట!!

"నా పుస్తకాన్ని నువ్వు విమర్శిస్తావా?!" అంటూ రంకెలు వేశారు!ఇహ లాభం లేదని శ్రీపాద వారు కూడా " ఆకాశం నుండి ఊడిపడ్డా యేమిటి మీ పుస్తకాలు?" అంటూ ఆయన్ని ఎదుర్కొన్నారు .

"సభ చేయిస్తాను... వస్తావా?" అన్నారు వెంకట శాస్త్రి గారు. "మగతనం ఉంటే చేయవలసిన పని అది! అంతేకానీ ఆ తిట్లు ఏమిటి?" అని శ్రీపాదవారు మండిపడ్డారు.అప్పటికే చుట్టూ చేరిన వారు, వారిని విడదీసి దూరంగా పంపించేసారట!అయితే, హఠాత్తుగా జరిగిన ఈ అసందర్భానికి శ్రీపాద వారు తర్వాత ఎంతో చింతించారుట!

"వారంటే నాకు ఎంతో గౌరవం!.. అలాగని వారు రాసిన దాంట్లో తప్పులుంటే చెప్పవలసిన బాధ్యత ఎవరికైనా ఉంది! లేకపోతే మనము భాషకు ద్రోహం చేసిన వాళ్లమవుతాం!"అంటూ తర్వాత వారి స్నేహితుడు, గద్వాల ఆస్థాన కవి, మండపేట నివాసి, మా పెదనాన్నగారు అయిన శ్రీ ద్విభాష్యంవెంకటరావు గారితో చెప్పుకుని వాపోయారట!

మా పెదనాన్నగారు, నా బాల్యంలో, నాకు ఈ విషయం చెబుతూ," శ్రీపాద వారు ఎంతో సంస్కారవంతుడు! అయితే ఏ విషయమైనా ఒక మేరకే సహిస్తాడు ఆయన. అది దాటితే, కొరకరాని కొయ్యే అయిపోయేవాడు!" అంటూ ముక్తాయించారు.

శ్రీపాద వారి తొలి రచన 'వారకాంత అనే నాటకం. మొదటి నవల 'మిధునానురాగము'. మొదటి కథ 'ఇరువురమొక్కచోటికే పోదము'.

1924 వరకు వారి రచనలు గ్రాంధికంలోనే సాగాయి. తర్వాత వ్యవహారిక భాషలో రాయటమే కాకుండా, వ్యవహారిక భాషా ఉద్యమానికి తన అండ దండలు అందించారు. 'ఇల్లు పట్టిన విధవాడబడుచు', 'విమానం ఎక్కబోతూను', 'కలుపు మొక్కలు', 'వడ్ల గింజలు', 'గులాబీ అత్తరు మొదలైన అద్భుతమైన కథలు 50 కి పైగా రాశారు. ఆయన రాసిన మరో 22 కథలు అలభ్యం !

శ్రీ పాద వారు తన స్వీయ చరితగా సాగించిన 'అనుభవాలు జ్ఞాపకాలూను...' అనే రచన, వారి అకాల మరణంతో, మధ్యలోనే ఆగిపోవడం తెలుగు వారి దురదృష్టం.శ్రీపాద వారు అష్టావధానాలు చేశారు. 'కళాభివర్థిని' నాటక సమాజం స్థాపించి, పెక్కు నాటకాలు ఆడారు! ఆడించారు! గంధర్వఫార్మసీ పేరుతో ఆయుర్వేద మందులు తయారు చేశారు! అయితే ఇవేమీ ఆయన జీవితంలో ఆర్థికంగా సహాయ పడలేదు. ఆయన చివరి రోజుల్లో దరిద్రం అనుభవించారు.ఆయన ఓ సందర్భంలో శ్రీ పురిపండా అప్పల స్వామి గారికి రాసిన ఉత్తరం చదివితే సాహితీపరుల గుండె ద్రవించిపోతుంది!

."....కాశీనాథుని నాగేశ్వరరావు గారికి నేను నాలుగువేలు చిల్లర బాకీ! నా కథల పుస్తకాలు మొత్తం ఆయనకి ఇచ్చేసి, నన్ను రుణ విముక్తుణ్ణి చేయండి... ఇంకా ఏమైనా మిగిలితే, నా భార్యకు ఇవ్వండి. మందులకు, చికిత్సకు నాకు డబ్బు కావాలి. ఈనెల ఇంటి అద్దె ఇంకా ఇవ్వలేదు... ఇలాంటి స్థితిలో నేను భారమై పోతున్నాను !..మరో జన్మ ఎత్తి అయినా రుణం తీర్చుకుంటాను... నా భార్య అనేక విధాల నన్ను కాపాడింది ..కానీ దాన్ని సుఖపెట్టలేకపోయాను! నిరర్థక జన్మ అయిపోయింది!...." ఇలా సాగుతుందా ఉత్తరం.



# ప్రజలకుఇచ్చిన హామీలు నెరవేర్చని జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ హన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ 99 శాతం నెరవేర్చానని ప్రజలను మోసం చేస్తున్నారని 84 వ వార్డు విలీన గ్రామాల ఇంచార్జ్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాదంశెట్టి నీలబాబు విమర్శించారు. సిరసపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో రుణమాఫీ చేస్తానని చెప్పి నాలుగో విడత రుణమాఫీ ఎగ్గొట్టారని మహిళలకు టోకరా ఇచ్చారని ఎంత రుణం తీసుకుంటే అంతటికీ సున్నా వడ్డీ ఇస్తామని చెప్పి మూడు లక్షలకు కుదించి అది సక్రమంగా అమలు చేయలేదని, ఇప్పుడు చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎన్నికల మేనిఫెస్టో లో మహిళా సంక్షేమానికి అనేకమైన పథకాలు ప్రతి మహిళలకు లబ్ధి చేకూరే విధంగా మంచి పథకాలు ప్రవేశపెట్టారని, బ్యాంకు రుణాలు పది లక్షల వరకు 0 వడ్డీకే ఇస్తామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని గత ఎన్నికలకు ముందు ప్రతి మహిళా సభ్యులకి రుణం తీసుకున్న తీసుకోకపోయినా పదివేల రూపాయలు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిందని నీల బాబు గుర్తు చేశారు. మే 13న జరుగు ఎన్నికల్లో కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్నారని బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారని మీ రెండు ఓటు ముద్రలు గ్లాస్ గుర్తుకు కమలం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నీలబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శిరసపల్లి సన్యాసిరావు కసిరెడ్డి సత్యనారాయణ రమణ వల్లి జనసేన నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వాసుపల్లికి మద్దతుగా కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ భారీ ర్యాలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైసిపి పార్టీ కి మద్దతుగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సారథ్యంలో కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఉదయం జగదాంబ జంక్షన్ వైయస్సార్ విగ్రహం నుండి పాతపోస్టాఫీస్ వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో విశాఖ ఎంపీ బొత్సా ఝాన్సిలక్ష్మి హాజరయ్యారు. ఆమెతో పాటు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ జాన్ వెస్లీ ఉన్నారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అంటే మహానటుడు కృష్ణ గుర్తొస్తారన్నారు. వైసిపి కి మద్ద తుగా భారీగా వచ్చిన ఫ్యాన్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉండి, మీకు ఐదేళ్లు సేవ చేసే వాసుపల్లి గణేష్ కుమార్ నీ, తనకి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి పుట్టిన ఊరూ రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వాలని బొత్సా ఝాన్సి కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు, విశాఖపట్నం పరిపాలన రాజధానిగా వస్తే అంతర్జాతీయంగా విశాఖ వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతాయని అన్నారు. రెండు సార్లు గెలుపునకు కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ ఎంతో తోడ్పాటు అందించారన్నారు. తాను నేల టికెట్ తోనే కృష్ణ సినిమాలు అన్ని చూశానన్నారు. తాను ఫ్యాన్స్ అసోసియేషన్ కి గౌరవ అధ్యక్షుడిగా ఉన్నానని ఆనందం వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, సంక్షేమం, ప్రాంతం సంపూర్ణ అభివృద్ధి కి కృషి చేసిన జగన్ మోహన్ రెడ్డి నీ మళ్ళీ సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మీరు కోరుకునే విధంగా మీ ఆశీస్సులతోడు మళ్ళీ వచ్చే వైసిపి ప్రభుత్వంలో సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్ రావు, విశాఖ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు గాజుల వెంకట్రావు, డొప్ప రమణ, వాసర్ల సుబ్రహ్మణ్యం ( బుజ్జి), బీసీ హెచ్ అప్పారావు, వైసీపీ నాయకులు దశమంతల మాణిక్యాల రావు, షరీఫ్, భారీగా ఫ్యాన్స్, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణంలో వైసీపీ కి భారీ షాక్

## ముగ్గురు మాజీ కార్పొరేటర్‌లు జనసేనలో చేరిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజకవర్గం నుంచి ముగ్గురు మాజీ కార్పొరేటర్ లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో, వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యం లో చేరారు. శుక్రువారం స్థానిక స్టార్ హోటల్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్,30 వార్డుకు చెందిన సుందరనేని శేషలత, వైసీపీ నుంచి మాజీ కార్పొరేటర్,27 వ వార్డు కు చెందిన కల్లపల్లి వెంకట సీతారామరాజు (టాక్సీ రాజు) , వైసీపీ నుంచి మాజీ కార్పొరేటర్ నారా అమ్మాజీ తో పాటు వైసిపి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, 37వ వార్డుకు చెందిన చింతపల్లి సత్యవతి తమ అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు.

వైసీపీ సీనియర్ నాయకులు సురా జగన్ , వైసీపీ తూర్పు నియోజకవర్గ యువ నాయకులు రావడ నారాయణ, శ్రీకాంత్ తో పాటు పలువురు పార్టీ లో చేరారు.

వారందరికీ పార్టీ కండువా వేసి జనసేన పార్టీ లో పవన్ కళ్యాణ్ చేర్చుకున్నారు. పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, పార్టీ అధికారంలోకి వచ్చాక అందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని , తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా జనసేన లో చేరిన నాయకులు మాట్లాడుతూ వాసుపల్లి గణేష్ కుమార్ ఓటమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

# భరత్‌కు మంగళ హారతులు పడుతున్న మహిళలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అనకాపల్లి మండలం కుంద్రం,రొంగలివానీపాలెం,కుంచంగి, వేటజంగాలపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున ఈ ప్రాంత ప్రజలు భరత్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు భరత్ కుమార్ ఇంటింటికి వెళ్లి ప్రచార కరపత్రాన్ని అందజేస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో మహిళలు భరత్ కు హరతులు ఇస్తూ, ఆయన విజయం సాధించాలని ఆశీర్వదిం చారు.ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఎంతో మేలు చేశారని చెప్పారు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేశారని జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి మరింత మేలు జరుగుతుందని అన్నారు తనను అనకాపల్లి నుంచి గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ప్రశంసిస్తున్నారని భరత్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి వెంకట సత్యవతి, రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్,ఎంపీపీ గొర్లి సూరి బాబు,అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు,పార్టీ నాయ కులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రంలో ధనలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు .శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ ధనలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయపోటీలలో విశాఖ అథ్లెట్స్ సత్తా చాటండి!

## వాకర్స్ ఇంటర్నేషనల్ పిఆర్ఓ కమల్ బైడ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ స్థాయిలో అసామాన్య ప్రతిభ కనబరచి అయోధ్యలో త్వరలో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించిన విశాఖ అథ్లెట్స్ తమ సత్తా చాటి విజేతలుగా తిరిగి రావాలని వాకర్స్ ఇంటర్నేషనల్ పి.ఆర్.ఓ. కమల్ బైడ్ పిలుపు నిచ్చారు.మాస్టర్స్అథ్లెటిక్స్(మహారాష్ట్ర) గత నెలాఖరున ముంబైలో నిర్వహించిన "43వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్-2024" లో ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖ నుండి వెళ్లి స్వర్ణ,రజిత, కాంశ్య పతకాలను సాధించిన అథ్లెట్స్ ముంబై నుండి నగరానికి తిరిగివచ్చారు.ఈ సందర్భంగా మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్‌లో విశాఖ అథ్లెట్స్ అసోయెషన్ కార్యదర్శి ఎల్వీ.సుధాకర్,యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు వంశీ. చింతలపాటి, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సిహెచ్. శ్రీనివాసరాజు ఏర్పాటు చేసిన "విజయోత్సవ సభ"లో కమల్ బైడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇండియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ సెక్రెటరీ జనరల్ యం.వరప్రసాద్, విశాఖ వెటరన్ అథ్లెట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్వీ.సుధాకర్, కోశాధికారి యం.రామారావులను, అలాగే స్వర్ణ, రజిత, కాంస్య పథకాలను సాధించిన అథ్లెట్స్ దువ్వూరి. సరోజినీ, బి.విజయలక్ష్మి, డి.రమణమ్మ, టి.సుధాకర్, ఎన్.దుర్గ, ఎ.లక్ష్మణరావు పాటిల్, యం.తాతారావు, యం. రామారావులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను కమల్ బైడ్ అందజేశారు.

# వైసీపీకి ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు కోరారు. మండలంలోని పోతిరెడ్డిపాలెం, రేగుపాలెం,లైన్ కొత్తూరు గ్రామాల్లో శనివారం నాడు ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుల,మత, రాజకీయ పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం చేసిన మేలుతోనే వైఎస్సార్‌సీపీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రజల వద్దకు ధైర్యంగా ఓటు అడిగేందుకు వెళ్తున్నారన్నారు. యలమంచిలి నుంచి అనకాపల్లి వెళ్ళడానికి ఇదివరకు రైల్వే గేటు వలన చాలా ఇబ్బందులు పడేవారని,మరి రైల్వే ఫ్లై ఓవర్ ను దగ్గరుండి పూర్తి చేయించానన్నారు. ఇప్పుడు ప్రజలకు అనకాపల్లి, విశాఖపట్నం వెళ్ళడానికి సులభతరం అయిందన్నారు. అదే విధంగా రాష్ట్ర మంతటా సీఎం జగన్ సిద్ధం సభలకు,బస్సు యాత్రకు వచ్చిన ప్రజాదరణను చూసి ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుడుతోందన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాల నాయుడు, యలమంచిలి ఎమ్మెల్యేగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజానా శేషు, రేగుపాలెం సర్పంచ్ రాజానా మహాలక్ష్మి శ్రీను,మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో పోలీసులు తనిఖీల్లో నగదు పట్టివేత

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెంలో తనిఖీల్లో రూ 7.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మల్లేశ్వరరావు తెలిపారు. తమ విధులలో భాగంగా వెన్నలపాలెం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా. కలపాక గ్రామానికి చెందిన అచ్చన్న ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఆపి పరిచరించిన పోలీసులు. బ్యాగ్ లో 7.50 లక్షల నగదు లభించినట్లు తెలిపారు. నగదకు సంబంధించిన సరైన పత్రాలు చూపకపోవడం. నగదు సీజ్ చేసి ఎన్నికల అధికారికి అప్పగించినట్లు. ఎస్సై మల్లేశ్వరరావు తెలిపారు.

# అయోధ్య గురించి మనకు తెలియని విశేషాలు

## ప్రతి హిందువు తప్పక తెలుసుకోవాల్సిన సమాచారం

అయోధ్యలో శ్రీరామ జన్మ భూమి మనకు రావడానికి ఒక ముఖ్య కారకుడు అయిన కె.కె.నాయర్ గారి గురించి తెలుసుకుందాం.

కె.కె.నాయర్ అని పిలువబడే కందంగళం కరుణాకరన్ నాయర్ 1907లో సెప్టెంబర్ 7న కేరళలోని అలప్పుజాలోని గుటన్‌కడు అనే చిన్న గ్రామంలో జన్మించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, అతను ఇంగ్లాండ్ వెళ్లి 21 సంవత్సరాల వయస్సులో బారిస్టర్ అయ్యి స్వదేశానికి తిరిగి వచ్చే ముందు ఐసిఎస్ పరీక్షలో విజయం సాధించాడు.

కేరళలో కొంతకాలం పనిచేసిన ఆయన నిజాయితీకి పేరుగాంచారు. ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రజల సేవకునిగా పేరు తెచ్చుకున్నారు.

1945లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సివిల్ సర్వెంట్‌గా చేరారు. అతను వివిధ పదవులలో పనిచేశాడు. జూన్ 1, 1949న ఫైజాబాద్ డిప్యూటీ కమిషనర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు.

బాల రాముని విగ్రహం అయోధ్య మందిరంలో హఠాత్తుగా కనిపించిందని ఫిర్యాదు రావడంతో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అప్పటి ప్రధాని నెహ్రూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ అక్కడికి వెళ్లి విచారణ చేయవలసిందిగా కె.కె.నాయర్‌ను కోరగా, కెకె నాయర్ తన సబార్డినేట్, శ్రీ గురుదత్ సింగ్ ని దర్యాప్తు చేసి నివేదిక ఇమ్మనమని కోరాడు.

సింగ్ అక్కడికి వెళ్లి సమగ్ర నివేదికను కేకే నాయర్‌కు అందించారు. హిందువులు అయోధ్యను రాముడు (రామ్ లల్లా) జన్మస్థలంగా ఆరాధిస్తున్నారు అని అది ఒక మసీదుగా ఉంది అని అక్కడ ముస్లింలు సమస్యలు సృష్టిస్తున్నారు కానీ అది హిందూ దేవాలయమని ఆయన నివేదిక తెలియచేసింది. అంతే కాక అక్కడ పెద్ద దేవాలయం నిర్మించాలని కూడా ఆయన సూచించారు. దాని కోసం ప్రభుత్వం భూమి కేటాయించాలని, గొడవలు జరగకుండా ముస్లింలు ఆ ప్రాంతానికి వెళ్లకుండా నిషేధించాలని ఆయన నివేదికలో పేర్కొన్నారు.

ఆ నివేదిక ఆధారంగా ఆలయానికి 500 మీటర్ల పరిధిలోకి ముస్లింలు వెళ్లడాన్ని నిషేధిస్తూ నాయర్ ఉత్తర్వులు జారీ చేశారు. (ఈ నిషేధాన్ని ఇప్పటి వరకు ప్రభుత్వం కానీ, కోర్టు కానీ ఎత్తివేయలేకపోవడం గమనార్హం).

ఇది విని, నెహ్రూ చిరాకు పడి కోపం తెచ్చుకుని ఆ ప్రాంతం నుండి హిందువులను తక్షణమే ఖాళీ చేయించి రామ్ లల్లాను తొలగించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.

నెహ్రు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ వెంటనే హిందువులను ఖాళీ చేయించాలని, రామ్ లల్లా విగ్రహాన్ని తొలగించాలని నాయర్‌ను ఆదేశించారు.

కానీ నాయర్ ఆ ఉత్తర్వులను అమలు చేసేందుకు నిరాకరిస్తూ, మరోవైపు, రామ లల్లాకు రోజూ పూజ చేయాలని మరో ఆదేశం జారీ చేస్తూ పూజకు అయ్యే ఖర్చు, పూజ చేసే పూజారి జీతం కూడా ప్రభుత్వమే భరించాలని ఉత్తర్వు జారీ చేశారు.

ఈ ఉత్తర్వుతో భయపడిన నెహ్రూ వెంటనే నాయర్‌ని ఆ పదవి నుండి తొలగించాలని ఆదేశించారు. అయితే, నాయర్ అలహాబాద్ కోర్టుకు వెళ్లి తన కేసు తానే వాదించుకుని నెహ్రూ జారీ చేయించిన తొలగింపు ఉత్తర్వులకు వ్యతిరేకంగా విజయం సాధించారు. నాయర్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అదే స్థలంలో పని చేసేందుకు అనుమతించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశం నెహ్రూకు చెంప పెట్టు లా తగిలింది.

ఈ పరిస్థితులు లో అయోధ్య వాసులు ఎన్నికల్లో పోటీ చేయాలని నాయర్‌ను కోరారు. అయితే ప్రభుత్వోద్యోగి అయిన తాను ఎన్నికల్లో పోటీ చేయలేనని నాయర్ చెప్పడంతో, నాయర్ భార్యను అయినా పోటీ చేయాలని అయోధ్య వాసులు కోరారు. ప్రజల అభ్యర్థనను అంగీకరిస్తూ, శ్రీమతి శకుంతలా నాయర్ ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల సందర్భంగా అయోధ్యలో అభ్యర్థిగా బరిలోకి దిగారు.

అప్పట్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించినా అయోధ్యలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి పై నాయర్ భార్య భారీ మెజారిటీతో గెలిచారు.

శ్రీమతి శకుంతల నాయర్ 1952లో జనసంఘ్‌లో చేరి సంస్థను అభివృద్ధి చేయడం ప్రారంభించారు. ఇది చూసి ఆశ్చర్యపోయిన నెహ్రూ మరియు కాంగ్రెస్ పార్టీ నాయర్‌పై ఒత్తిడి తీసుకురావడం తో నాయర్ తన పదవికి రాజీనామా చేసి అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేయడం ప్రారంభించాడు. 1967లో పార్లమెంటుకు ఎన్నికలు ప్రకటించబడినప్పుడు, ప్రజలు నాయర్ మరియు అతని భార్యను పోటీకి ఒప్పించడంలో విజయం సాధించారు. బహ్రైచ్ మరియు కైసర్‌గంజ్ నియోజకవర్గాలను గెలవడానికి ప్రజలు నాయర్ దంపతులకు సహాయం చేసారు. వారిదిఅది ఒక చారిత్రాత్మక విజయం.

శకుంతల నాయర్ గారు మొత్తం గా ఒక సారి ఎమ్మెల్యే గా మూడు సార్లు ఎంపీగా గెలిచారు.

విచిత్రం ఏమిటంటే నాయర్ పలుకుబడి ఎంత అంటే అతని డ్రైవర్ కూడా ఫైసలాబాద్ నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభ సభ్యునిగా ఒకసారి ఎన్నికయ్యాడు.

ఆ తర్వాత ఇందిర పాలనలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించినపుడు ఈ దంపతులను అరెస్టు చేసి జైలులో పెట్టారు. కానీ వారి అరెస్టు అయోధ్యలో భారీ అలజడికి కారణం అవ్వడంతో భయపడిన ప్రభుత్వం వారిని జైలు నుండి వెంటనే విడుదల చేసింది.

ఆ దంపతులు అయోధ్యకు తిరిగి వచ్చి తమ ప్రజా సేవను కొనసాగించారు. స్వాతంత్ర్యానంతరం అయోధ్య కేసును తొలిసారిగా పరిష్కరించింది నాయర్. ఇది పూర్తిగా అతనిచే నిర్వహించబడింది. మరి ఇప్పటికీ కూడా ఆయన అధికారిగా జారీ చేసిన ఉత్తర్వులను హిందూ వ్యతిరేకులు మార్చలేకపోయారు.

నాయర్ జారీ చేసిన ఆ ఆదేశాలు ఆధారంగానే పూజలు మరియు రామ్ లల్లా దర్శనం ఇప్పుడు కూడా కొనసాగుతోంది.

1976లో, మిస్టర్ నాయర్ తన స్వగ్రామానికి తిరిగి రావాలనుకున్నాడు. అయితే ఆయన వెళ్లేందుకు ప్రజలు అనుమతించలేదు. అయితే నాయర్ తన చివరి రోజుల్లో తన స్వగ్రామంలో ఉండాలనుకుంటున్నానని ప్రజలకు నచ్చచెప్పి వీడ్కోలు తీసుకున్నారు.

సెప్టెంబర్ 7వ తేదీ 1977 లో ఆయన తన స్వగ్రామంలో శ్రీరామచంద్రమూర్తి పాదారవిందాలకు చేరుకున్నాడు. ఆయన చితాభస్మాన్ని స్వీకరించేందుకు ఒక బృందం కేరళకు వెళ్లింది. ఆ చితాభస్మాన్ని అలంకరించిన రథంలో ఘనంగా ఊరే గించి శ్రీరాముడు రోజూ స్నానం చేసి సూర్యుడిని ఆరాధించిన అయోధ్యలోని సరయు నదిలో నిమజ్జనం చేసారు.

నాయర్ కృషి వల్లనే మనం అయోధ్యలోని శ్రీరామ జన్మ భూమిలో పూజలు చేయగలుగుతున్నాం. అయోధ్య ప్రజలు ఆయనను దైవమైన వ్యక్తిగా పరిగణించడంలో అందుకే ఆశ్చర్యం లేదు.

ఆయన అయోధ్య విషయంలో చేసిన కృషికి గాను విశ్వ హిందూ పరిషత్ వారు అతని స్వగ్రామంలో భూమిని కొని అతనికి స్మారక చిహ్నం నిర్మించారు. K.K నాయర్ పేరుతో ప్రారంభించబడిన ట్రస్ట్ సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరియు శిక్షణను అందిస్తోంది.

# పెను ప్రమాదం తప్పింది



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధి గంగు నాయుడుపాలెం గ్రామంలో కమ్యూనిటీ హాల్ పక్కన తాటి చెట్టు , 2 కరెంటు స్తంభాలుపై పడిపోయిన సమయంలో ప్రజలు సంచారం లేనందున పెను ప్రమాదం తప్పింది. విద్యుత్తుకు స్తంభించిపోయింది. పంచాయతీ సర్పంచ్ తక్షణమే స్పందించి, గంగు నాయుడుపాలెం, తమ్మయ్యపాలెం గ్రామలకు కరెంటు నిలిచిపోయినందున, వెంటనే మీరు తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర జిల్లాల బిసి ప్రధాన కార్యదర్శి కృష్ణం నాయుడు కోరారు.

## 'దాడి' సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన తగరంపూడి వై.సి.పి. నాయకులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తగరంపూడి గ్రామానికి చెందిన నడిరంపల్లి తిరుపతిరాజు, పాకలపాటి సురేష్‌బాబు, నందవరపు కుమార్, కమ్మిన సుబ్రమణ్యం గుప్తా ఆధ్వర్యంలో తగరంపూడి వై.సి.పి. నాయకులు, వార్డు మెంబర్లు కార్యకర్తలు, ఇతరులు 50 మంది స్థానిక డి.వి.ఆర్. కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి రత్నాకర్ తెదేపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారందరికి అభినందనలు తెలుపుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని కార్యకర్తలంతా వార్డు స్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. తెదేపా, భాజపా, జనసేన పార్టీలు అందరికి ఆమోదయోగ్యమైన ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించాయన్నారు. వీటని ఓటర్లకు వివరించాలన్నారు. యాభై ఏళ్లకే వృద్ధాప్య పింఛన్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు ఉద్యోగాలు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500, భూ హక్కు చట్టం రద్దు, ప్రతి పేదవారిని ఆదుకోవడం, తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం ఏర్పాట్కైన వెంటనే అమలుల్లోకి వస్తాయన్నారు. తెదేపాలోకి చేరిన వారిలో తగరంపూడి వార్డుమెంబర్లు యర్రా జోగిలక్ష్మి, గల్లా వరహాలబాబు, రాజాన దేముడు, పప్పల శ్రీను, వైసిపి కార్యకర్తలు నందవరపు ఈశ్వరరావు, నందవరపు శంకరరావు, యన్నంశెట్టి శ్రీను, దాసరి కోటి, గల్లా హరి, పసుపులేటి నాగేష్, నడిగట్ల సత్తిబాబు, యర్రా ఈశ్వరమ్మ, గల్లా నర్సియ్యమ్మ, ముమ్మిన ఏడుకొండలు, నడిగట్ల శ్రీను తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నక్క చెల్లయ్య, తమ్మన గుప్తా పాల్గొన్నారు.

## మే 3, అంతర్జాతీయ జర్నలిజం స్వాతంత్ర్య దినోత్సవం, ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ద్వారా త్వరిత ఆన్‌లైన్ కవిత్వ సదస్సు నిర్వహించబడింది



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం, మే 3, 2024న, ఆన్‌లైన్ కవి స మ్మే ళ నం నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుజరాత్‌కు చెందిన డాక్టర్ గులాబ్‌చంద్ పటేల్ హాజరయ్యారు. విశిష్ట అతిథులకు విశాఖ పట్నం నుండి సరస్వతి వందన హాజరైన విశిష్ట అతిథుల పరిచ యం, వేదికపై ప్రీతి పర్మార్ 41 మంది కవులు తమ సృజనలను 511 మంది తో కూడిన వాట్సాప్ హాలులో ప్రదర్శించారు, సంస్థ అధ్యక్షుడు కిరణ్ చొంకర్ దేవాని కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, బీహార్ తదితర కవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ గీతం ఫోరమ్ ఆర్ మెహతా 9 గంటలకు నీలేష్ రాథోడ్ నీల్ జీ భారత్ మాతా కీ జై నాద్ తో వీడ్కోలు పలికారు.

## నేడు యలమంచిలిలో బాలకృష్ణ ఎన్నికల ప్రచారం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే కూటమి తరపున నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందరపు విజయ్ కుమార్ కి మద్దతుగా నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో మార్కెట్ జంక్షన్ వద్ద నేడు సాయంత్రం 4 గం.ల సమయంలో నందమూరి బాలకృష్ణ ప్రచారంలో పాల్గొననున్నట్లు జనసేన పార్టీ ప్రతినిధులు సోషల్ మీడియా ద్వారా శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే ప్రచారానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నాలుగు మండలాల బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని వారు కోరారు.

# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలోని అత్యధిక సంఖ్యాకులైన యాదవులు

### యాదవ సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు భరణికాన బాబురావు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): యాదవ కులస్తులకు జిల్లాల్లో ఏ ఒక్క స్థానాన్ని కేటాయించకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాదవ సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు భరణికాన సాయినాథరావు (బాబురావు) ఆరోపించారు. అనకాపల్లిలోని యాదవ సంక్షేమ సంఘం జిల్లా భవనంలో శుక్రవారం జిల్లా గౌరవ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు భరణికాన నరసింహమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వియ్యపు సింహాచలం యాదవ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పుట్టిన నాటి నుండి రాష్ట్రంలోని యాదవులు ఆ పార్టీకి అన్ని వేళలా అండగా నిలిచారన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి యాదవ సంఘ నేతలు వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్(జనసేన), పల్లా శ్రీనివాస్ (తెలుగుదేశం) లకు ఉమ్మడి పార్టీల నేతలు సీట్లను కేటాయించారన్నారు. వీరిద్దరినీ మంచి మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాదవులకు గాజువాక స్థానాన్ని కేటాయించి, అనంతరం మార్పు చేసి మోసం చేసిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో చెప్పుకో తగిన స్థానం లో ఉన్న యాదవులకు కనీసం ఒక్క స్థానాన్ని కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేటాయించక పోవడం పట్ల యాదవుల్లో ఆ పార్టీ పట్ల ఆగ్రహం, అసంతృప్తి ఉందన్నారు. అందుకే ఈ పర్యాయం తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ల అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి తో సహా, జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న భారతీయ జనతా పార్టీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గెలుపుతో ఈ ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన కేంద్రంలో మంత్రి అయ్యే అవకాశాలు కూడా ఉన్నందున ఈ ప్రాంతం పరిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అలాగే నీతి, నిజాయితీలు కలిగిన సీనియర్ నేత, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ను గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. అలాగే సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం), బండారు సత్యనారాయణమూర్తి (మాడుగుల), కే ఎస్ ఎన్ ఎస్ రాజు (చోడవరం), వంగలపూడి అనిత(పాయకరావుపేట), పంచకర్ల రమేష్ బాబు (పెందుర్తి), సుందరపు విజయ్ కుమార్ (ఎలమంచిలి) ల విజయానికి కృషి చేస్తున్నామని వారు వివరించారు. యాదవులను గుర్తించి సీట్లను కేటాయించిన కూటమి అభ్యర్థుల విజయంతో యాదవులకు అన్ని విధాలా మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా పరిధిలోని యాదవులంతా మనల్ని గుర్తించి సీట్లను ఇచ్చిన కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఈవీఎంల వినియోగంపై అవగాహన కల్పించిన పి. ఓ..



అరకులోయ, (విశాఖ సమాచారమ్): రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఈవీఎంల వినియోగంపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రూట్ ఆఫీసర్లకు శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గం నియోజకవర్గ ఆర్.వో.ఐటిడిఏ పి.ఓ వి. అభిషేక్ పాల్గొని కమిషనింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు . సకాలంలో పోలింగ్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు చేర్చవలసిన బాధ్యత రూట్ ఆఫీసర్ లపైనే ఉందని పేర్కొన్నారు. ఈవీఎంల వినియోగంపై అవగాహన కల్పించారు. విధుల్లో భాగస్వామ్యమయ్యే ప్రతి ఒక్కరూ ఈవీఎంల వినియోగం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని, సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అరకు తాసిల్దార్ సుధాకర్, సోమేశ్వరరావు, రూట్ ఆఫీసర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నూరుపాలెంలో కథం తొక్కిన జనసైనికులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కూటమితోనే సర్వతోముఖాభివృద్ధి చెందుతామని జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. కశింకోట మండలం కన్నూరు పాలెంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నామని గడచిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని. జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటంటే సారా గంజాయి మాదకద్రవ్యాలు పరంగా మన రాష్ట్రం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందని ఎద్దేవా చేశారు. మన ప్రాంతంలో యువత నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్నదని ప్రతి సంవత్సరం జనవరి నెలలోజాబు క్యాలెండర్ అని చెప్పి ఒక్క జాబు కూడా వేయలేని పరిస్థితి మనం చూసామని ఎక్కడ చూసినా భూకబ్జాలు అక్రమ మైనింగ్ తప్ప ప్రజల బాగోగులు ఈ వైసీపీ నాయకులు ఏనాడు చూడలేదని ఇటువంటి నీచపు రాజకీయాలు చేస్తాడని నాకు ముందే తెలుసు అని అనాడు చంద్రబాబు నాయుడు తో కూడా వైసీపీ ప్రభుత్వం వస్తే రాష్ట్రం సర్వనాశనం అయిపోతుందని ఆనాడే చెప్పానని అందుకే ఇంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండడం జరిగిందని ఈనాడు పవన్ కళ్యాణ్ పిలిచి నన్ను పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని కోట్ల రూపాయలు సంపాదన ఉన్న ఎటువంటి విలాసాలు అనుభవించకుండా కేవలం ప్రజాక్షేమమే లక్ష్యంగా తన సంపాదన సొంత సొమ్మును కూడా ప్రజల కోసం ఖర్చు పెట్టే నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది పవన్ కళ్యాణ్ మాత్రమేనని అందుకనే తిరిగి మరల ప్రత్యక్ష రాజకీయాల్లో జనసేన తరపున అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా బరిలోకి దిగానని కనుక మీరందరూ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని అలాగే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని వీరిద్దరూ ముఖ్య మంత్రి , ప్రధాన మంత్రి అయితేనే మన రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం ఎన్నికల ప్రచారంలో పాల్గొన ప్రముఖ సినీ హాస్యనటుడు సప్తగిరిని సన్మానించారు. సప్తగిరి మాట్లాడుతూ మనమంతా జనసైనికులు మని పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో మేము ప్రచారానికి వస్తున్నామని చెప్తూ ఎప్పుడైనా కొత్తవారిని అసెంబ్లీకి పంపిస్తే కొత్తగా ఆలోచిస్తారని ఆయన కొత్తగా ఆలోచిస్తే యువత అందరికీ ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కలుగుతాయని మన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని కనుక పవన్ కళ్యాణ్ గుర్తు గాజు గ్లాసు పై మీ ఓటును వేయాలని జై జనసేన జై పవన్ కళ్యాణ్ అంటూ జనంలో జోస్ నింపుతూ యువతలో ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, నాయకులు బుద్ధ నాగజగదీశ్వరరావు, దాడి రత్నాకర్, డాక్టర్ జి. సత్యనారాయణ, పొన్నగంటి అప్పారావు, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కాయల మురళీధర్, ఉగ్గిన రమణ మూర్తి పెద్ద ఎత్తున ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలుకుతా.. మద్దతు తెలపండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం చేసిన తనకు ప్రజా మద్దతు కావాలని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. పిలిస్తే పలికే వ్యక్తి నని, కష్టసుఖాల్లో ఒక కుటుంబ సభ్యునిగా ఉంటానని అన్నారు. ఎస్ ఏ డి వైసీపీ పార్టీ కార్యాలయంలో 57 వ వార్డు వైసీపీ నాయకులు మణిప్రసాద్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. మణిప్రసాద్ ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్న యువత, వార్డు నాయకులు, కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. కలిసి పనిచేద్దామని, పార్టీ విజయానికి అందరూ కృషి చెయ్యాలని సూచించారు. ప్రతి ఒక్కరు, సమయం వృధా చెయ్యకుండా, ఓటరు వద్దకు వెళ్లి, ఓటు బ్యాంకు సాధించే ప్రయత్నం చెయ్యాలని కోరారు. పార్టీ విజయానికి కృషి చేసే కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తనకు విజయం చేకూర్చాలని కోరారు. అంతకు ముందు 57వ వార్డుకు చెందిన ఇతర పార్టీ తీర్థం పుచ్చుకున్న యువతను ఆడారి ఆనంద్ కుమార్ పార్టీ కండువా కప్పి, ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడి పనిచెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లక్ష్య సాధనతో పనిచెయ్యండి**

పశ్చిమ నియోజకవర్గం పరిధి 57 వ వార్డు కాయిత పైడయ్య కల్యాణ మండపంలో 57 వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో పార్టీ క్యాడర్ సమావేశం జరిగింది.

# తెలుగు సినీ దిగ్గజం దాసరి జయంతి (మే 4)



గిన్నిస్ రికార్డ్ దర్శకులు దాసరి నారాయణరావు మే 4, 1942 న పశ్చిమగోదావరి లోని పాలకొల్లు లో జన్మించారు. వీరి తండ్రి పొగాకు వ్యాపారం చేసేవారు. వీరు మొత్తం 6 గురు సంతానం. ముగ్గురు మగపిల్లలు ,ముగ్గురు ఆడపిల్లలు. దాసరి మూడవ సంతానం. బాగా అస్తిపస్తులున్న కుటుంబమే అయిన కొన్ని పరిస్థితులతో వీరి కుటుంబం ఆర్థికంగా బాగా చితికిపోయింది. దాసరి ఆరో తరగతి కి వచ్చే నాటికి స్కూల్ ఫీజు మూడుం పావలా కట్టడానికి కూడా డబ్బులు లేక ఆయన్ను బడి మాన్పించి ఒక వడ్రంగి దుకాణంలో పనిలో పెట్టారు. అక్కడ జీతం నెలకు రూపాయి. ఆరో తరగతిలో ఉత్తమ విద్యార్థిగా ఆయనకు బహుమతి వచ్చింది. అలాంటిది చదువు మానేసి పనిలోకి వెళ్లాల్సిన దుస్థితి. అప్పుడు ఒక ఉపాధ్యాయుని ప్రోత్సాహంతో దాసరి మరల బడికి వెళ్లి చదువు కొనసాగించారు. ఆయన ఆ కాలంలోనే బి.ఏ చదివారు. కళాశాలలో చదువుకునే రోజుల నుండి ఈయన నాటకాల లో పాల్గొనేవారు.అణతికాలంలోనే ప్రతిభ గల రంగస్థల నటుడిగా , నాటక రచయితగా చిత్ర దర్శకులుగా గుర్తింపు పొందారు. ఈయన అనేక మంది కొత్త కళాకారులను సినీ రంగానికి పరిచయం చేసారు. ఈయన పేరిట అత్యధికంగా 18,000 కు పైగా అభిమాన సంఘాలు ఉండేవి. ఇది ప్రజలలో ఆయనకు గల అభిమానానికి అద్దం పడుతోంది. దాసరి లో ఓ దర్శకుడు మాత్రమే కాదు , అద్భుతమైన మాటల రచయిత , స్క్రీన్ ప్లే రచయిత ,అభిరుచి గల నిర్మాత ఉండేవారు. దాదాపు 150 కి పైగా చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించడంతో పాటు 250 చిత్రాలకు సంభాషణలు లేక పాటలు అందించారు.53 సినిమాలను స్వయంగా నిర్మించారు. అత్యధిక చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకునిగా ఆయన పేరు లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదైంది.1972 లో 'తాత మనవడు' చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన దాసరి తన సినీ జీవితంలో అనేక అత్యుత్తమమైన చిత్రాలను అందించారు. తాత మనవడు, స్వర్గం నరకం, మేఘ సందేశం, మామ గారు చిత్రాలు అనేక అవార్డులను తెచ్చిపెట్టాయి.1974 లో తాతామనవడు సినిమాకు నంది అవార్డును అందుకున్నారు. స్వర్గం నరకం చిత్రానికి ఉత్తమ చిత్రంగా బంగారు నందిని బహుమతినిపొందారు. 1983 లో మేఘ సందేశం చిత్రానికి గాను ఉత్తమ దర్శకునిగా నంది అవార్డును పొందారు. 1992 లో మామగారు చిత్రానికి ఉత్తమ నటుడు అవార్డ్ అందుకున్నారు. 1986 లో తెలుగు సంస్కృతి మరియు తెలుగు చిత్ర రంగం నకు ఆయన చేసిన సేవలకుగాను ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ ను పొందారు. ప్రముఖ సామాజిక సంస్థల నుండి అనేక అవార్డులు పొందారు.వాటిలో కొన్ని వంశీ బెర్కులే, కళ సాగర్,శిరోమని ఇన్స్టిట్యూట్ మొదలైనవి ఉన్నాయి. ఫిల్మ్ ఫేర్ అవార్డును 6 సార్లు, మద్రాస్ ఫిల్మ్ ఫాన్స్ అవార్డును 5 సార్లు, సినీ హేలర్డ్ అవార్డును 10 సంవత్సరాలు వరుసగా గెలుచుకున్నారు. జ్యోతి చిత్ర నుండి సూపర్ డైరెక్టర్ అవార్డ్ ను 3 సార్లు పొందారు. పాత కాలం నాటి ఆంధ్ర పత్రిక నుండి ఉత్తమ దర్శకునిగా 6 సార్లు ఎంపికైనారు.ఇవి కాక ఆయన నిర్మించిన చిత్రాలలో అనేకం అవార్డులను గెలుచుకున్నాయి. ఈయన చిత్రాలు ముఖ్యంగా స్త్రీ ప్రధానంగా ఉండి,వరకట్న సమస్యకు వ్యతిరేకంగా సందేశాత్మకంగా రూపొందించబడ్డవి. దాసరి తీసిన బొబ్బిలి పులి , సర్దార్ పాపారాయుడు చిత్రాలు నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశంలో ప్రధాన పాత్ర వహించాయి.మామగారు,సూరిగాడు ,ఒసే రాములమ్మ చిత్రాలు దాసరి నటనా కౌశలానికి మచ్చుతునకలు. ఈ చిత్రాలలో దాసరి నటనకు అనేక విమర్శలు ,ప్రశంసలు బహుమతులు అందుకున్నారు. దాసరి కాంగ్రెస్ పార్టీ అభిమాని. రాజీవ్ ప్రధానిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ రాజకీయాలలో వీరు చురుగ్గా పాల్గొన్నారు. దాసరి కాంగ్రెస్ పార్టీ తరుపున ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం సాగించారు. రాజీవ్ హత్యానంతరం పార్టీ కి కాస్త దూరం జరిగారు. 1990 దశకం చివరిలో దాసరి ' తెలుగు తల్లి ' అనే పేరుతో ఒక రాజకీయ పార్టీ ని స్థాపించారు. ఈపార్టీ కి కోస్తా ప్రాంతాలలోని కాపు సామాజిక వర్గం నుండి మంచి స్పందన లభించింది. తరువాత కాలంలో దాసరి కాంగ్రెస్ పార్టీ నుండి రాజ్యసభ కు ఎన్నికైనారు. యు. పి. ఏ కాలంలో బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి గా వీరు పనిచేసారు. వీరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సోనియా పనిచేసిన కాలంలో ఆవిడకు సన్నిహితంగా ఉన్నారు. వీరి తొలినాటి జీవితం జర్నలిస్ట్ గా ప్రారంభించారు. దాంతో 'ఉదయం' దిన పత్రికను 1984 డిసెంబర్ 29 న ప్రారంభించి కొంతకాలం నడిపారు. అదేవిధంగా మేఘసందేశం పేరుతో సినీ పత్రికను , బొబ్బిలి పులి పేరు తో సామాజిక రాజకీయ అంశాలతో వార పత్రికను ప్రారంభించి వాటిని కొంత కాలం నడిపారు. వీరు అనారోగ్య కారణంతో 2017 మే 30 న మరణించారు. ఆయన ఈరోజు మన మధ్య భౌతికంగా లేకపోయినా చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలు,ఆయన రూపొందించిన చిత్రాలు,కార్మికుల పక్షపాతిగా ఆయన నిలబడిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.దర్శక రత్న గా పేరు గడించిన ఆయనను తెలుగు సినీ రంగానికే మేస్త్రి అంటూ అభిమానంతో పిలుచుకుంటారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్

పైడిమెట్ట 9490833108.

# రెండు సార్లు ఎం ఎల్ ఏ అయిన అవంతి భీమిలికి చేసిందేమిటి?

## జగన్ పేరు, సంక్షేమ పథకాలు చెప్పుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ



తగరపువలసలో వెక్కిరిస్తున్న ఆర్టీసీ శిలాఫలకం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి తనకు ఎంతో ఇష్టమైన ప్రదేశం ప్రజలు తనను ఆదరించారని, ఇక్కడ ప్రజలే తన సర్వస్వం అని చెప్పి 2009,2019 లో భీమిలి ఎం ఎల్ ఏ గా గెలుపొందిన ముత్తంశెట్టి (అవంతి) శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గం కు ఇప్పటి వరకు చేసినది ఏమిటని నియోజక వర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎంత సేపు జగన్ గొప్ప ముఖ్యమంత్రి అని, సంక్షేమ పథకాలు గురించి ఊదరగొట్టు ప్రసంగాలు, ప్రచారర్భాటాలు చేస్తున్నారే తప్ప ఎం ఎల్ ఏ గా భీమిలి నియోజకవర్గం లో అభివృద్ధి చేసింది శూన్యం అని ప్రజలుఆరోపిస్తున్నారు . 2009 లో ప్రజారాజ్యం నుండి భీమిలి ఎం ఎల్ ఏ గా గెలుపొందిన ఆయన అదే సంవత్సరం లో చిట్టివలస జ్యూట్ మిల్ లాకౌట్ ప్రకటిస్తే దానిని తిరిగి తెరిపించి కార్మికులకు న్యాయం చేయడం లో ఆయన విఫలం అయ్యారని కార్మికులు ఆరోపిస్తున్నారు. దానివల్ల నేడు వేలాది కుటుంబాలు సరి అయిన ఉపాధి లేక చాలీ చాలని వేతనాలతో కుటుంబ పోషణను చేయడం ఒక్క భీమిలి, విశాఖ ప్రాంతాలే గాకుండా రాష్ట్రం లో ప్రజలందరికి తెలుసు. మరలా 2019 లో తిరిగి ఎం ఎల్ ఏ గా ఎన్నికయిన అవంతి శ్రీనివాసరావు జ్యూట్ మిల్ మెడలు వంచి ప్రభుత్వ సహకారం తో తెరిపించవలసనది పోయి జ్యూట్ యాజమాన్యం నష్టాల్లో ఉందని, ఇక మిల్ ను తెరిపించడం కష్టం అని కావున కార్మికులకు నష్ట పరిహారం చెల్లించే విధం గా చర్యలు చేపడతానని చెప్పడం తప్ప ఎం ఎల్ ఏ గా ఆయన చేసింది ఏమిలేదని, పైగా నేటి వరకు కార్మికులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.. ఎం ఎల్ ఏ, జ్యూట్ యాజమాన్యం వల్ల కొంతమంది కార్మిక సంఘ నేతలు ఆర్ధికం గా బాగుపడ్డారని కార్మికలు బహిరంగం గానే అంటున్నారు. కానరాని అభివృద్ధి : ఇక తగరపువలస లో ఆర్ టి సి కాంప్లెక్స్, రైతు బజారు (ప్రారభించేసారు తప్ప నేటికీ వినియోగం లో లేదు), జూనియర్ కళాశాల ఏర్పాటు, తగరపువలస లో మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించ లేకపోవడం,చిట్టివలస వద్ద గోస్తనీ నది పై పూని గట్టు పునర్నిర్మాణం చేపట్టక పోవడం భీమిలి లో ఫిషింగ్ జెట్టి నిర్మాణం, స్థానిక సాగర తీరం వద్ద రక్షణ గోడ నిర్మించలేకపోవడం, జ్యూట్ మిల్ మూత పడడంతో ప్రత్యామ్నాయం గా ఉపాధి అవకాశాలు కల్పిచలేక పోవడం, పరిశ్రమ ల స్థాపనకు కృషి చేయలేక పోవడం, మండలం లో చిప్పాడ వద్ద దివిస్ కర్మాగారం లో స్థానికులకు ఉద్యోగం అవకాశాలు కలిపించేలా చొరవ చూపకపోవడం, భీమిలి, తగరపువలస ల్లో రోడ్ల విస్తరణ చేయలేక పోవడం ఇలా చెప్పుకొంటూ పోతేనియోజకవర్గ ప్రధాన కేంద్రాలయినా భీమిలి, తగరపువలస ల్లోనే అభివృద్ధి లేక పొగా మిగతా ప్రాంతాలలో కూడా ఆయన చేసింది ఏమి లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

జ్యూట్ మిల్ యాజమాన్యం తనవిగా చెప్పుకొంటున్న భూములు వ్యవహారం లో తలదూర్చి వాటి అమ్మకాల విషయం లో అధికారులతో ఒత్తిడి చేయించి జ్యూట్ యాజమాన్యానికి ఒత్తాసు పలికి నిజమైన భూ వారసులకు తీవ్ర అన్యాయం చేసారని ఇటు ప్రజలు, అటు భూహక్కు దారుల వారసులు ఆరోపిస్తున్నారు. ఆయన చేసిందల్లా గత ప్రభుత్వ హయాంలో లో వేసిన శిలా ఫలకాల స్థానం లో మరలా కొత్తగా శిలా ఫలకాలు వేసి తన హయాంలో అభివృద్ధి చేసేస్తున్నాం, ఇదంతా నా వల్లే జరిగింది అని ప్రచారం చేసుకోవడం తప్ప అవి ఏవి నేటికి అభివృద్ధి కి నోచుకోక పోవడం విశేషం.

# శివరాంపురం పంచాయితీ మిట్ట మధ్యాహ్నం భానుడి ప్రతాపాన్ని లెక్కచేయని జోగన్న



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** తమ ఆరాధ్య నాయకుడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు కి ఘన స్వాగతం పలికిన శివరాంపురం చెల్లింపేట గ్రామాల ప్రజానీకం తమ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వములో స్థానిక ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు లకు కాక ఇంకెవ్వరికి మేము మద్దతిస్తాము గ్రామాల ప్రజానీకం మా గ్రామాల దశాబ్దాల కోరిక అయిన బిటి రహదారులను నిర్మించి మాకు రాచ మార్గాలను ఏర్పాటు చేసిన జగనన్న ప్రభుత్వానికే మా అందరి మద్దతు జోగారావు అన్నను దీవించిన గ్రామాల ప్రజలు మా తరతరాలు మారినా మీ పేరు శాశ్వితంగా నిలిచిపోతుంది - మాగుండేల్లో గూడి కట్టుకున్న మీకే మా అందరి మద్దతు ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజానీకంబలిజిపేట మండలం, శివరాంపురం పంచాయతీ పరిధిలో నేడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సారధ్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయనకు గ్రామ సర్పంచ్ రంభ శ్రీనివాసరావు మండల జెసిఎస్ కన్వీనర్ గంట్యాడ శ్రీరాములు నాయుడు, స్థానిక నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి మండుటెండను సైతం లెక్కచేయకుండా తను ఆరాధ్య నాయకుడు రాక కోసం మిట్ట మధ్యాహ్నం అయినా సరే ఇసుమంతా నీరసం చెందకుండా ఉత్సాహంగా ఉల్లాసంగా ఎదురుచూసి మరి స్వాగతం పలికి గ్రామ పురవీధులు మీదుగా ర్యాలీ నిర్వహించి తమ ప్రజలందరి మద్దతును ఆయనకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా జగనన్నకు అండగా నిలిచి ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి, నియోజకవర్గ స్థాయి మరియు మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సనాతన యోగా సత్సంగం వారి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సనాతన యోగా సత్సంగం శివాజీ పార్క్ వారి ఆధ్వర్యం లో శుక్రవారం శ్రీ సత్య కుమార్, సంఘ సంస్కర్తచే ఎంవీపీ సర్కిల్‌లో ప్రారంభోత్సవం చేయబడినది. మండుటెండలో దాహార్తులకు మజ్జిగ పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అని ఇది వేరే సంస్థలకు కూడా ఆదర్శనీయం అని కొనియాడారు.


సంస్థ అధ్యక్షులు గుంట ధర్మా రావు మాట్లాడుతూ ప్రతీయడాది ఎండన పడిన వందలాది బాటసారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేయడం మా సంస్థ చేస్తున్న సామాజిక సేవలో ఒక భాగమేనన్నారు. అంతే కాదు గత 42 సంవత్సరములు గా ఉచితం గా వేలాది మందికి యోగా సనములు, సూర్య నమస్కారాలు, మరియు ధ్యానంలో శిక్షణ ఇస్తూ వారిని శారీరకం గాను, మానసికం గాను, ఆధ్యాత్మికం గాను తీర్చి దిద్దు తున్నామని ఒక ప్రకటనలో తెలియ జేశారు.

కార్యక్రమంలో సంస్థ కోశాధికారి ఎం. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బి. అప్పారావు, jt.secretary జి.శ్రీనివాస్, మరియు మెంబెర్స్ జనార్ధన రావు, చిన్నబాబు, భాస్కర రాజు, అప్పారావు, ధనుంజయ, నరసింహారావు, భాను మతి, లక్ష్మి, పద్మ, అలివేలు, భాగ్యం, జగదీశ్వరీ, మోహనరావు వగైరా పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

ఈ చలివేంద్రం ఎండ తీవ్రతను బట్టి కొనసాగిస్తామని తెలియజేశారు.












VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 94937 77390, 7382585777. Arilova : 90149 11305 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676